ప్రతి నియోజకవర్గంలో అన్నక్యాంటీన్: నారాయణ

పాలకొల్లు, న్యూస్‌టుడే: పురపాలక సంఘాలకే పరిమితమైన అన్న క్యాంటీన్లను నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పుర పాలక శాఖ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. పాలకొల్లు పురపాలక సంఘ కార్యాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కలెక్టర్ నాగరాణితో కలిసి జిల్లా అధికారులతో ఆదివారం సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ... పట్టణ ప్రణాళిక విభాగంలో దరఖాస్తులు అపరిష్కృతంగా ఉండటంపై టీపీవోను ప్రశ్నించారు. లేఅవుట్లలో ఏవైనా లోపాలుంటే సంబంధిత యజమానులకు తెలియజేసి పరిష్కరించాలని.. అంతేకానీ అనుమతులు ఇవ్వకుండా తిప్పించుకోవడం భావ్యం కాదన్నారు. పురపాలక కమిషనర్ విజయసారథి, నాయకులు జీవీ, పెళ్చెటి బాబు, ధనాని సూర్యప్రకాశ్, పీతల శ్రీను, కబర్ది, జక్కంపూడి కుమార్ పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రులు, కలెక్టర్

అనుభవ సారథి చంద్రబాబు.. ఖజానాలో చిల్లిగవ్వ లేకపోయినా అపార అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండటం రాష్ట్రానికి అదృష్టమని మంత్రి నారాయణ అన్నారు. జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కలెక్టర్ నాగరాణితో కలిసి పట్టణంలో ఆదివారం పర్యటించారు. స్థానిక తాగునీటి పథకం, శ్మశానవాటిక, అబ్దుల్‌కలాం, రామగుండం ఉద్యాన వనాలు, ఎన్టీఆర్ కళాక్షేత్రం, అన్న క్యాంటీన్, టిడ్కో సముదాయాలను పరిశీలించారు. అసంపూర్తి పనుల పూర్తికి కావాల్సిన నిధులకు సంబంధించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రామానాయుడు మాట్లాడుతూ... రాజధాని నిర్మాణంలో మంత్రి నారాయణ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, ఎన్డీయే నాయకులు, టిడ్కో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నిల్వలు కరుగుతున్నాయి..!

కొత్తగా ఇసుక రీచ్‌ల ఏర్పాటుకు కసరత్తు

కుక్కునూరు, న్యూస్‌టుడే: జిల్లాలో ఇసుక నిల్వలు తగ్గిపోతున్నాయి. కుక్కునూరు మండలం ఇబ్రహీంపేట, వింజరం, చేబ్రోలులోని నిల్వ కేంద్రాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. రెండు నెలల కిందట 95 వేల టన్నుల ఇసుక నిల్వ ఉన్న కుక్కునూరు మండలం ఇబ్రహీంపేట కేంద్రంలో ప్రస్తుతం 25 వేలు, వింజరంలో 1500 టన్నులు మాత్రమే ఉంది. చేబ్రోలు ఇసుకకు పెద్దగా డిమాండ్ ఉండటం లేదు. నిల్వలు నిండుకుంటుండటంతో మళ్లీ తవ్వకాలు చేయాల్సి ఉంది. అయితే గోదావరిలో ఇప్పటికే వరద నిండుగా ప్రవహిస్తుండటంతో అక్టోబరు 15 తర్వాత తవ్వకాలు జరిపేలా ప్రణాళికలు తయారు చేస్తున్నారు.

ఇబ్రహీంపేటలో రెండు నెలల కిందట ఇసుక నిల్వలు

ప్రస్తుతం ఖాళీగా ఇలా..

రీచ్‌ల గుర్తింపు.. కుక్కునూరు మండలం ఇబ్రహీంపేట, వింజరం, దాచారం, వేలేరుపాడు మండలం రుద్రంకోట-1, రుద్రంకోట-2, పోలవరం మండలం గుటాల రీచ్‌లలో తవ్వకాలు జరిపేందుకు అనుమతులు ఇవ్వనున్నారు. పర్యావరణానికి విఘాతం కలగని రీతిలో తవ్వకాలు జరిపేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నారు. ఇందుకోసం కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి కూడా అనుమతులు అవసరం కావడంతో ఆ దిశగానూ ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆన్‌లైన్‌తో తప్పిన ఇబ్బందులు.. ఇసుక సరఫరా ఆన్‌లైన్ చేయడంతో నిల్వ కేంద్రాల వద్ద పడిగాపులు తప్పాయి. మొన్నటి వరకు ఆధార్ కార్డుతో వస్తే, ఇసుక ఇచ్చే వారు. దీంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వాహనాలు వచ్చి వరుసలో ఉండాల్సి వచ్చేది. ఇబ్రహీంపేట నిల్వ కేంద్రం వద్ద అయితే రోజూ 120-150 లారీలు బారులు తీరేవి. ఈ కారణంగా వినియోగదారులు, వాహన డ్రైవర్లు పలు ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఆన్‌లైన్ చేయడంతో కేటాయించిన సమయానికి వాహనం తీసుకొస్తే ఇసుక ఎగుమతి చేస్తారు. రవాణా ఛార్జీలు కూడా ప్రభుత్వమే నిర్ణయించడంతో వినియోగదారుల ఇంటికే ఇసుక వస్తోంది. కొత్త రీచ్‌లు ప్రారంభమయ్యాక కూడా ఇదే రీతిలో ఆన్‌లైన్ విధానం అమల్లో ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

స్పిల్‌వే నుంచి 2.86 లక్షల క్యూసెక్కులు

పోలవరం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో వరద నెమ్మదిగా పెరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద ఆదివారం సాయంత్రానికి నీటి మట్టం 28.70 మీటర్లకు చేరింది. 48 గేట్ల ద్వారా 2.86 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళుతున్నట్లు జలవనరులశాఖాధికారులు తెలిపారు.

టెట్ హాల్ టికెట్లలో తప్పిదాలు సరిచేయండి? II లో **కొల్లేరులో దూకిన బాలుడు**

ఊపిరి పోయని వైద్యాలయాలు..!

ఈనాడు డిజిటల్, భీమవరం, అత్తిలి, ఏలూరు టూటౌన్, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, నూజివీడు, న్యూస్‌టుడే: సర్కారు వైద్యాలయాల్లో అత్యవసర వైద్యం అటకెక్కింది. ఆయువుకు ఊపిరినందించాల్సిన వెంటిలేటర్లు నిరుపయోగంగా మారాయి. ఇతర ఆస్పత్రికి తీసుకెళ్లాలన్న సిఫార్సులతో మార్గం మధ్యలోనే ప్రాణాలు అవిరవుతున్నాయి. సిబ్బంది కొరత..అరకొర సదుపాయాలతో దవఖానాలు కునారిల్లుతున్నాయి.

- ఏలూరు బోధనాసుపత్రి ఐసీయూలో 29 పడకలు, వెంటిలేటర్లు అందుబాటులో ఉన్నాయి. సాంకేతిక సిబ్బంది లేక అవి అలంకార ప్రాయంగా మారాయి.
- చింతలపూడి సీహెచ్‌సీని ప్రాంతీయ ఆసుపత్రిగా మార్చి రెండు వెంటిలేటర్లు సమకూర్చారు. ఐసీయూ యూనిట్ లేకపోవడంతో అవి ఉన్నా నిరుపయోగంగా ఉన్నాయి.
- కామరపుకోటకు చెందిన 60 ఏళ్ల వ్యక్తి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆయనను ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లగా విజయవాడకు సిఫార్సు చేశారు. అంత దూరం వెళ్లేలోపు ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. రూ.3 లక్షల వరకు ఖర్చయిందని, అప్పు చేసి చెల్లించామని రోగి బంధువులు వాపోయారు.

మూలకు చేరిన వెంటిలేటర్లు

ఉమ్మడి జిల్లాలోని ప్రాంతీయ ఆసుపత్రులకు రూ.లక్షల విలువ చేసే వెంటిలేటర్లు సమకూర్చారు. సిబ్బంది లేక, మరమ్మతులు, సాంకేతిక కారణాలతో చాలా వరకు మూలకు చేరాయి. శ్వాస తీసుకోలేనివారు, గుండె, మెదడు పనితీరు సరిగా లేని వారు, కోమా, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించాల్సి ఉంది. అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు కాకినాడ, ఏలూరు, గుంటూరు ఆసుపత్రులకు తీసుకెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. దీంతో మార్గంమధ్యలోనే ప్రాణాలు పోతున్నాయి. ఒకవేళ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తే ఐసీయూ, వెంటిలేటర్, ఇతర ఖర్చులంటూ రోజుకు రూ.35 వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చవుతుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఐసీయూలో ఏర్పాటు చేసిన వెంటిలేటరు పరికరం

- తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రతి రోజు 300 వరకు ఓపీ ఉంటుంది. వెంటిలేటర్లు మూలకు చేరాయి.
- నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో 15 వెంటిలేటర్లు ఉన్నాయి. అవసరమైన వైద్య, సాంకేతిక సిబ్బంది, ఫిజియోథెరపిస్ట్ లేకపోవడంతో అలంకారప్రాయంగా మారాయి.
- తణుకులోని జిల్లా ఆసుపత్రిలో ఐసీయూ వార్డు లేదు. రెండు వెంటిలేటర్లు మాత్రమే ఉన్నాయి. రోగుల పరిస్థితిని బట్టి ఇతర జిల్లా ఆసుపత్రులకు సిఫార్సు చేస్తున్నారు. ప్రతిరోజు 500కు పైనే ఓపీ ఉంటున్నా వెంటిలేటర్ల సంఖ్య పెంచలేదు.

ఇదీ పరిస్థితి..

ఉమ్మడి జిల్లాలో జిల్లా ఆసుపత్రులు	1
ప్రాంతీయ	
ఏలూరు	3
పశ్చిమ	4

- జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రిలో వెంటిలేటర్లు సాంకేతిక సిబ్బంది లేక మూలకు చేరాయి.

వేదన మిగిల్చిన నైరుతి

కుండపోత వానలతో జిల్లా అతలాకుతలం

కుక్కునూరు, న్యూస్‌టుడే: నైరుతి రుతు పవనాలు తిరోగమనం పట్టాయి. అయితే ఈ ఏడాది ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వాసులకు అవి వేదన మిగిల్చాయి. జూన్ రెండో వారం నుంచి సెప్టెంబరు రెండో వారం వరకు భారీ వర్షాలు కురిశాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. మరో వైపు గోదావరి నదికి భారీగా వరదలు వచ్చి, విలీన మండలాలు దాదాపు నెల రోజులపాటు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎన్నడూ లేని విధంగా కొల్లేరు సరస్సుకు భారీగా వరద చేరడంతో గ్రామాల్లోకి నీరు చేరింది. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. పశ్చిమలోని లంక గ్రామాలు వరద తాకిడికి గురయ్యాయి. రహదారులు ధ్వంసమయ్యాయి.

ఏలూరు జిల్లాలో గతేడాది-ప్రస్తుత సంవత్సరం జూన్ నుంచి సెప్టెంబరు 13 వరకు కురిసిన వర్షపాతం వివరాలు

సంవత్సరం	సాధారణం (మి.మీ.)	కురిసింది	వ్యత్యాసం	వర్షం కురిసిన రోజులు
2024-25	667.7	1149.14	+72.1%	64
2023-24	652.92	638.96	-2.14%	49

రఘునాథ.. మహాపేద

- వేల ఎకరాలు ఉన్నా.. ఆదాయం రాని వైనం
- గొల్లపల్లి ఆలయంలో కౌలు కుంభకోణం
- రాజకీయ ఒత్తిళ్లతో కనిపించని చర్యలు

ఈనాడు, ఏలూరు

జీవీడు మండలం గొల్లపల్లి రఘునాథస్వామి ఆలయానికి దాదాపు 3,400 ఎకరాల భూములున్నా ఆలయ నిర్వహణకు ఆపసోపాలు పడుతున్న దైన్య స్థితి. భూములు కౌలుకు తీసుకున్న రైతుల్లో చాలా మంది కౌలు చెల్లించని పరిస్థితి. దీంతో ఆలయానికి రూ.కోట్లలో రావాల్సిన ఆదాయం రూ.లక్షలకు పడిపోయింది. వసూలు చేయాల్సిన అధికారులు ఏళ్ల నుంచి చోద్యం చూస్తున్నారు.

కౌలు.. రూ.కోట్లలో.. చెల్లింపు రూ.లక్షల్లో.. గొల్లపల్లి రఘునాథ స్వామి ఆలయానికి 3,356.23 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. వీటిని వివిధ ప్రాంతాలకు చెందిన 1050 మంది రైతులకు కౌలుకు ఇచ్చారు. ఇందులో కోకో, కొబ్బరి, ఆయిల్‌పామ్, జామాయిల్, టేకు, మిరియం, వేరుశనగ, మొక్కజొన్న, చెరకు, పత్తి, కూరగాయలు.. ఇలా భారీగా ఆదాయం వచ్చే పంటలు పండిస్తున్నారు. గత అయిదేళ్లలో దేవాలయానికి కౌలు కింద రూ.48.5 కోట్లు చెల్లించాల్సి ఉంది. రైతులు మాత్రమే రూ.3.73 కోట్లు చెల్లించారు.



అంతా రాజకీయం.. కౌలుకు తీసుకున్న రైతుల్లో 90 శాతం మంది పెద్ద తలకాయలే. వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా ఉంటూ కౌలు చెల్లించకుండా గోల్‌మాల్ చేస్తున్నారు. గత అయిదేళ్ల వైకాపా పాలనలో భారీగా కౌలు సొమ్ము ఎగ్గొట్టి జేబులు నింపుకొన్నారు. చట్టం ప్రకారం ఈ భూములు అన్య మతస్థులకు కౌలుకు ఇవ్వకూడదు. దాదాపు 200 ఎకరాల భూములు అన్యమతస్థుల చేతిల్లో ఉన్నాయి. వీరు కౌలు కూడా కట్టడం లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు చేతులెత్తేశారు. ఈ అంశమై ఈవో నల్లూరి సతీష్‌కుమార్‌ను వివరణ కోరగా కౌలు చెల్లించేందుకు నిరాకరించిన వారికి నోటీసులు జారీ చేస్తున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలుంటాయని తెలిపారు.

మా కలెక్టర్ సేవలే నాకు స్ఫూర్తి

ఈనాడు, ఏలూరు: జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారి ప్రయాణం అనేక ఒడుదొడుకుల మధ్య సాగుతుంది. ఆశయ సాధనలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ ముందుకు వెళ్తారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కూడా ఇదే కోవలోకి వస్తారు. మారుమూల గ్రామం, నిరుపేద కుటుంబ నేపథ్యం వీటన్నింటి కన్నా సంకల్పం బలమైందని ఆమె చెబుతున్నారు. రెండో ప్రయత్నంలోనే ఐఏఎస్ సాధించి ఆదర్శంగా నిలిచారు.

నాన్న ప్రోత్సాహంతోనే సాధించా

స్ఫూర్తి

కుటుంబమే నా బలం..

మాది తమిళనాడు. మధురై సమీపం శివగంగై జిల్లాలోని చిన్న పల్లెటూరు. పేద కుటుంబం. నాన్న కన్నన్ ఎల్ఐసీ ఏజెంట్. ఫీజు కట్టడానికి రూ.90 లేక మా నాన్న చదువు మానేశారు. మేం ముగ్గురు పిల్లలం. అందరినీ బాగా చదివించారు. నా చదువు చాలా వరకు ప్రభుత్వ పాఠశాలల్లోనే సాగింది. ఎంఎస్‌సీ బయోటెక్నాలజీ వరకు చదివించారు. నా చిన్నతనంలో మా ఊరికి వరదలు రావటంతో ఓ మహిళా కలెక్టర్ అద్భుతంగా దిద్దుబాటు చర్యలు తీసుకున్నారు. ఆమెను చూసి మా నాన్న చాలా ముచ్చట పడిపోయారు. ఎలాగైనా నన్ను కలెక్టర్ చేయాలని నిశ్చయించుకున్నారు. ఆ దిశగా నన్ను ప్రోత్సహించారు. కలెక్టర్ కావాలన్న సంకల్పం నా మనసులోనూ బలంగా నాటుకుపోయింది. కోచింగ్‌కు వెళ్లేందుకు డబ్బు లేని పరిస్థితి. చెన్నైలో ఓ అకాడమీలో ఉచితంగా శిక్షణ ఇచ్చే వారు. ఆ సంస్థ పరీక్షల్లో అర్హత సాధించి ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నా. ఇది నాకు చాలా ఉపయోగపడింది.

నా పేరుతో సైన్స్ ల్యాబ్.. మా జిల్లాలో నేనే ఏకైక ఐఏఎస్. ఫలితాలు వచ్చినప్పుడు మా నాన్న ఆనందానికి అవధులు లేవు. ఊరంతా నా ఫ్లెక్సీలు కట్టి స్వీట్లు పంచారు. నేను చదివిన ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులంతా కలిసి నా పేరుతో ఓ సైన్స్ ల్యాబు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ గదిలో నా చిత్ర పటం పెట్టారు. కలెక్టర్ అయ్యాక చాలా సార్లు అక్కడికి వెళ్లి విద్యార్థులను కలిశా. నా స్ఫూర్తితో ప్రస్తుతం చాలా మంది ఐఏఎస్‌కి సన్నద్ధమవుతున్నారు. వారికి అవగాహన కల్పిస్తుంటా.

మా ఊళ్లో చదుకున్న వారి సంఖ్య తక్కువ. మా అమ్మ లత చదువుకోలేదు. దీంతో నన్ను వెన్నంటి ప్రోత్సహించారు. సాధారణంగా ఐఏఎస్‌లు అదే వృత్తిలో వారిని పెళ్లి చేసుకుంటారు. నాకు మంచి వ్యక్తిత్వం ఉంటే చాలు ఏ వృత్తిలో ఉన్నా పర్వాలేదు అనుకున్నాం. కొవిడ్‌లో చాలా సాధారణంగా నాకు పెళ్లయింది. నా భర్త గోకుల్ మెహైన్ ఇంజినీర్. చిన్న పాప ఉంది. ఇద్దరి వృత్తులు వేరైనా ఒకరినొకరు అర్థం చేసుకుని సమన్వయంతో ముందుకు వెళుతున్నాం. నా కుటుంబమే నాకు బలం.

రోజుకు 12 గంటలు చదివా.. హోదా కోసం ఐఏఎస్ సాధించాలనుకోవటం సరికాదు. ప్రజలకు సేవ చేయాలనే తపన ఉండాలి. అప్పుడే బాధ్యతలు ఇష్టంగా నిర్వర్తిస్తాం. నేను పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో రోజుకు 10-12 గంటల పాటు చదివా. కవితలు రాయడం, బొమ్మలు గీయడం నాకు చాలా ఇష్టం. 2014లో రెండో ప్రయత్నంలో 143వ ర్యాంకుతో విజయం సాధించా. ప్రకాశంలో శిక్షణ అనంతరం 2016 నుంచి ఏడాదిన్నర పాటు మదనపల్లి సబ్‌కలెక్టర్‌గా పని చేశా. అనంతరం సమగ్ర శిక్షా ఎస్‌పీడీగా, స్త్రీ, శిశు సంక్షేమశాఖల్లో డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించా.

లక్ష్యాన్ని ధ్యానంలా భావించండి.. నేను ఐఏఎస్‌కు సన్నద్ధమయ్యే రోజుల్లో చదవడం కంటే వివిధ అంశాలపై స్నేహితులతో చర్చించడం అలవాటు. దీని వల్ల ఒక అంశంపై అన్ని కోణాల్లో అవగాహన పెరుగుతుంది. ప్రధానంగా చరవాణి, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి. ఇవి సమయాన్ని మింగేసి లక్ష్యాన్ని మసక బారుస్తాయి. ఐఏఎస్ అవ్వాలనుకునే వారు ఆ లక్ష్యాన్ని ధ్యానంలా చేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. రోజుకు 10 గంటలకు తగ్గకుండా చదవండి.

గుబ్బల మంగమ్మకు నైవేద్యాలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం కామవరం అడవిలోని గుబ్బల మంగమ్మ గుడికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. గుడి ప్రాంగణం, అటవీ ప్రదేశాల్లో సందడి నెలకొంది.

నేడు ఏలూరుకు 'స్పేస్ ఆన్ వీల్స్'

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: భారతీయ విజ్ఞాన మండలి, విజ్ఞాన భారతి, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) వారి అంతరిక్ష మహాయాత్ర (స్పేస్ ఆన్ వీల్స్) బస్సు సోమవారం ఏలూరు రానుందని జిల్లా సమన్వయకర్త ఎస్.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు 'ఇస్రో' కార్యకలాపాలు, భారత అంతరిక్ష మిషన్ సమాచారాన్ని అందించేందుకు వస్తున్న ఈ బస్సు స్థానిక సీఆర్ఆర్ పాఠశాలలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అంతరిక్ష యాత్ర సమాచారం, వివిధ ఉపగ్రహాల నమూనాలు, లాంచ్ ప్యాడ్స్ గురించి ఇస్రో సాంకేతిక నిపుణులు విద్యార్థులకు వివరిస్తారని తెలిపారు.



వ్యాపారులు చెప్పిందే ధర!

దెందులూరు, ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే

ఒకే దేశం ఒకే మార్కెట్ అమలులో భాగంగా కేంద్రం ప్రవేశపెట్టిన ఈనామ్ (ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్) క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు.

అమలుకు నోచుకోని ఈనామ్

రైతులు మార్కెట్ యార్డులకు తీసుకొచ్చిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా, వ్యాపారులు దేశంలో ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్ బిడ్డింగ్ వేసేలా ఈనామ్‌ను కేంద్ర ప్రభుత్వం 2016లో అమల్లోకి తీసుకొచ్చింది. రాష్ట్ర స్థాయిలో 33 వ్యవసాయ మార్కెట్లను.. ఉమ్మడి పశ్చిమ జిల్లాలో ఏలూరు, దెందులూరు వ్యవసాయ మార్కెట్లను ఇందుకు ఎంపిక చేశారు. ఇక్కడి నుంచి నిమ్మకాయలను దేశంలోని పశ్చిమబెంగాల్, దిల్లీ, బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. ఏలూరు యార్డు నుంచి ఏడాదికి సుమారు 1500 నుంచి 2 వేల లారీలు, దెందులూరు యార్డు నుంచి 500 లారీల నిమ్మకాయలు ఎగుమతి అవుతాయి. వీటి ద్వారా మార్కెట్ కమిటీలకు ఏటా రూ.కోట్లలో ఆదాయం లభిస్తోంది.

అన్నీ నిరుయోగం

ఈనామ్ అమలుకు ఏలూరు, దెందులూరు మార్కెట్ కమిటీల్లో ఆన్‌లైన్ బిడ్డింగ్ ధరలు ప్రదర్శించేందుకు ఎలక్ట్రానిక్ బోర్డులు ఏర్పాటు చేశారు. నాలుగేళ్లుగా ఇవి పనిచేయడం లేదు. ఈనామ్ అమలుకు కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఆపరేటర్లను నియమించారు. కంప్యూటర్లు చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ విషయమై మార్కెటింగ్ శాఖ ఏడీ మహేంద్రనాథ్ మాట్లాడుతూ ఎక్కడా ఈనామ్ అమలు కావడం లేదని తెలిపారు.

మార్కెట్ కమిటీ	దెందులూరు	ఏలూరు
ఆదాయం రూ.కోట్లు	5.00	2.70
రైతులు	1,000	2,000
వ్యాపారులు	50	150

రైతులు మార్కెట్ యార్డులకు తీసుకొచ్చే నిమ్మకాయల క్రయవిక్రయాలు నేటికీ వ్యాపారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. వారు చెప్పిందే ధర. అంతకు మించి ఎక్కువ పెట్టేందుకు వ్యాపారులు ఎవరూ ముందుకు రారు. యార్డుల్లో నేటికీ పాత పద్ధతుల్లోనే వేలం పాటలు నిర్వహిస్తున్నారు. పాటలు పూర్తయ్యాక మార్కెట్ కమిటీ సిబ్బంది కంప్యూటర్లలో అప్‌లోడ్ చేస్తున్నారు. దీంతో నిమ్మకాయల క్రయవిక్రయాలు వ్యాపారులకే పరిమితమవుతున్నాయి. అదే ఈనామ్ అమలు జరిగితే దేశంలోని వ్యాపారులంతా ఆన్‌లైన్లో బిడ్డింగ్ వేస్తారు. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. నిమ్మకాయలు కొనుగోలు చేసిన వ్యాపారి ఒక శాతం యూజర్ ఛార్జీలుగా మార్కెట్ కమిటీలకు చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ బిడ్డింగ్‌తో రైతులకు మంచి ధర లభించడంతో పాటు మార్కెట్ కమిటీలకు మంచి ఆదాయం లభిస్తుంది.

అంతా వారి కనుసన్నల్లో..

నిమ్మకాయలు సంచుల్లో నింపుతున్న కూలీలు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

COLLECTOR'S OFFICE, KAKINADA

Ref.Coordn/(Elecs)-1/188/2024 Dt.30-09-2024

ANNEXURE - A

PREPARATION OF ELECTORAL ROLLS OF EAST-WEST GODAVARI GRADUATES' CONSTITUENCY OF ANDHRAPRADESH LEGISLATIVE COUNCIL

Notice under rule 31(3) of the Registration of Electors Rules, 1960

In pursuance of rule 31(3) of t he Registration of Electors Rules, 1960 each of the Electoral Registration Officers whose particulars appear in the **FIRST SCHEDULE** below calls upon every person entitled to be registered in the electoral roll of the constituency mentioned therein to send to, or deliver at, his office on or before the **6th November 2024 (Wednesday)** at the latest an application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule below, for inclusion of his / her name.

(2) The applications may also be sent to the Assistant Electoral Registration Officers / Designated Officers whose particulars are shown in the First Schedule below.

Applications can also be filed online at http://www.ceoandhra.nic.in

As the electoral rolls for the Graduates' Constituencies are required to be prepared afresh every time before an election, all persons whose names are included in the existing electoral rolls for these Constituencies should also **submit fresh applications in the prescribed form.**

Qualifications - Every person who is a citizen of India, and is ordinarily resident in the constituency and has for **atleast 3 years before 1st November 2024 (i.e., qualifying date)** been either a Graduate of a University in the territory of India or in possession of an equivalent qualifica tion is eligible to be included in the electoral roll. The list of the said equivalent qualifications is available with the officers mentioned in the Fi rst Schedule below. The period of three (3) years shall be computed from the date on which the result of the qualifying degree examination was declared and published by the University or other authority concerned.

(3) The application in Form 18 **(annexed at SECOND SCHEDULE)** must be duly supported by any one of the following forms of documentary evidence in all cases:-

(a) The degree or diploma certificate in original granted by the University or Institution concerned or any copy thereof ***duly self attested and duly authenticated by any of the Additional Designated Officers, who is of the rank of :- (a) Tehsildars; (b) Principals of the Govt. Degree Colleges / Inter Colleges; (c) Principals of the Govt. Girls Degree Colleges/ Girls Inter Colleges;*** d) joint Block Development Officers of all Blocks; (e) Executive Officers (Gazetted) of Nagar Palikas / Nagar Panchayats; (f) All the Gazetted Officers of the District concerned (g) Notary Public; or

(b) A copy of an entry in the Government record or a certificate issued to a Graduate employee by the Gazetted Head of Offices, in the pre-scribed format which is reproduced as **THIRD SCHEDULE** below, on the basis of entries in Government records in his custody or a copy of an entry in the record of the Statutory Body, Corporation or Public Undertaking specifying the degree or diploma certificate possessed by the claimant duly attested by the Head of the office concerned; **or**

(c) An attested copy of the card of registration as registered Graduate issued by the University, a certified copy of the relevant entry in the list of registered Graduates' the Roll of Advocate, the register of Medical Practitioners, the register of Chartered Accountants, the register of Engineers maintained by Institute of Engineers etc., **or**

(d) An affidavit by the claimant supported by a certificate from the Registrar of the University, or the Principal of a College affiliated to any University or from the Head of the Department of such College under whom He / She had studied, **or**

(e) The mark sheet in original granted by the university **or** Institution concerned or any copy thereof ***duly self attested and duly authenticated by the Additional Designated Officer*** provided that there is clear indication there that claimant has passed the concerned examination.

(4) The eligible persons should apply for enrolment of their names in the prescribed **Form 18** along with supported documents listed in para 3 above, as per the procedure given below :-

a) In case where the applications are sent by post to the ERO/AERO/ Designated Officer, the applicant has to enclose with his application, a copy of his degree certificate / mark sheet duly self-attested and duly authenticated by the Additional Designated Officer.

b) In cases where the applicant directly submits his application in person before the Designated Officer duly appointed for the purpose, he will produce the original degree certificate / mark sheet before the Designated Officer, who will verify the copies with the originals and return back the originals.

(5) Any application where the above procedure is not followed, will be summarily rejected by the ERO as incomplete.

(6) Applications in bulk whether submitted in person or by post, shall not be considered for inclusion by the ERO. However, the Head of the Institutions may forward the applications of all his staff together. One member of a family may also submit the Form 18 of the other members of the same family and may get the certificate verified by producing original certificates in respect of each member or submitting copies of supporti ng documents duly self-attested by the applicant and duly authenticated by the Additional Designated Officer.

(7) It should be noted that any person who makes a statement or declaration in the application which is false and which he either knows or believes to be false, or does not believe to be true will be punishable under section 31 of the Representation of People Act, 1950.

(8) Printed applications in Form 18 may be obtained from the Offices of ERO/AEROs/Designated Officers. Manuscript, typewritten, cyclostyled or privately printed forms / will also be accepted.

FIRST SCHEDULE

Name of the Constituency : East – West Godavari Graduates' Constituency

Extent : Erstwhile East Godavari and West Godavari Districts

Name (Sarvasree)	Designation	Office Address	Contact Telephone No.	Extent of Jurisdiction
1	2	3	4	5
ELECTORAL REGISTRATION OFFICER				
Dr. D.Thippe Naik	District Revenue Officer, Kakinada District, Kakinada	Collector's office, Kakinada District, Kakinada	9849903862	East-West Godavari Graduaters' Constituency

ASSISTANT ELECTORAL REGISTRATION OFFICERS

Sl. No.	Designation	Office Address	Contact Telephone No.	Extent of Jurisdiction
1	Sub-Collector, Rampachodavaram	Sub-Collector's Office, Rampachodavaram	9440801442	Rampachodavaram Revenue Division
2	Revenue Divisional Officer, Kovvur	RDO's Office, Kovvur	9491041425	Kovvuru Revenue Division
3	Revenue Divisional Officer, Narsapuram	RDO's Office, Narsapuram	9491041423	Narasapuram Revenue Division
4	Revenue Divisional Officer, Rajamahendravaram	RDO's Office, Rajamahendravaram	9849903863	Rajamahendravaram Revenue Division
5	Revenue Divisional Officer, Eluru	RDO's Office, Eluru	9491041424	Eluru Revenue Division
6	Revenue Divisional Officer, Jangareddigudem	RDO's Office, Jangareddigudem	9491041426	Jangareddigudem Revenue Division
7	Revenue Divisional Officer, Kakinada	RDO's Office, Kakinada	9849903864	Kakinada Revenue Division
8	Revenue Divisional Officer, Peddapuram	RDO's Office, Peddapuram	9849903865	Peddapuram Revenue Division
9	Revenue Divisional Officer, Amalapuram	RDO's Office, Amalapuram	9849903866	Amalapuram Revenue Division
10	Revenue Divisional Officer, Ramachandrapuram	RDO's Office, Ramachandrapuram	9618415521	Ramachandrapuram Revenue Division
11	Revenue Divisional Officer, Bheemavaram	RDO's Office, West Godavari, Bheemavaram	6302023578	Bheemavaram Revenue Division
12	Tahsildar, Gollaprolu	Tahsildar's Office, Gollaprolu	9849903880	Gollaprolu Mandal
13	Tahsildar, Kajuluru	Tahsildar's Office, Kajuluru	9849903877	Kajuluru Mandal
14	Tahsildar, Kakinada Rural	Tahsildar's Office, Kakinada Rural	9849903875	Kakinada Rural Mandal
15	Tahsildar, Kakinada Urban	Tahsildar 's Office, Kakinada Urban	9849903874	Kakinada Urban Mandal
16	Tahsildar, Karapa	Tahsildar's Office, Karapa	9849903908	Karapa Mandal
17	Tahsildar, Kothapalli	Tahsildar's Office, Kothapalli	9154247464	Kothapalli Mandal
18	Tahsildar, Pedapudi	Tahsildar's Office, Pedapudi	8008803207	Pedapudi Mandal
19	Tahsildar, Pithapuram	Tahsildar's Office, Pithapuram	9849903918	Pithapuram Mandal
20	Tahsildar, Samalkota	Tahsildar's Office, Samalkota	9849903876	Samalkota Mandal
21	Tahsildar, Thallarevu	Tahsildar's Office, Thallarevu	9849903878	Thallarevu Mandal
22	Tahsildar, Gandepalli	Tahsildar's Office, Gandepalli	9849903884	Gandepalli Mandal
23	Tahsildar, Jaggampeta	Tahsildar's Office, Jaggampeta	9849903883	Jaggampeta Mandal
24	Tahsildar, Kirlampudi	Tahsildar's Office, Kirlampudi	9849903886	Kirlampudi Mandal
25	Tahsildar, Kotananduru	Tahsildar's Office, Kotananduru	8008803205	Kotananduru Mandal
26	Tahsildar, Peddapuram	Tahsildar's Office, Peddapuram	9849903881	Peddapuram Mandal
27	Tahsildar, Prathipadu	Tahsildar's Office, Prathipadu	9849903885	Prathipadu Mandal
28	Tahsildar, Rowthulapudi	Tahsildar 's Office, Rowthulapudi	9154247588	Rowthulapudi Mandal
29	Tahsildar, Sankhavaram	Tahsildar 's Office, Sankhavaram	9849903906	Sankhavaram Mandal
30	Tahsildar,Thondangi	Tahsildar's Office, Thondangi	9849903907	Thondangi Mandal
31	Tahsildar, Tuni	Tahsildar's Office, Tuni	9849903887	Tuni Mandal
32	Tahsildar, Yeleswaram	Tahsildar's Office, Yeleswaram	9849903921	Yeleswaram Mandal
33	Tahsildar, Chagallu	Tahsildar's Office, Chagallu	9491041471	Chagallu Mandal
34	Tahsildar, Devarapalli	Tahsildar's Office, Devarapalli	9491041478	Devarapalli Mandal
35	Tahsildar, Gopalapuram	Tahsildar's Office, Gopalapuram	9491041484	Gopalapuram Mandal
36	Tahsildar, Kovvur	Tahsildar's Office, Kovvur	9491041468	Kovvur Mandal
37	Tahsildar, Nallajerla	Tahsildar's Office, Nallajerla	9491041451	Nallajerla Mandal
38	Tahsildar, Nidadavole	Tahsildar's Office, Nidadavole	9491041470	Nidadavole Mandal
39	Tahsildar, Peravali	Tahsildar's Office, Peravali	9491041473	Peravali Mandal
40	Tahsildar, Tallapudi	Tahsildar's Office, Tallapudi	9491041469	Tallapudi Mandal
41	Tahsildar, Undrajavaram	Tahsildar's Office, Undrajavaram	9491041474	Undrajavaram Mandal
42	Tahsildar, Anaparthi	Tahsildar's Office, Anaparthi	9849903910	Anaparthi Mandal
43	Tahsildar, Biccavole	Tahsildar's Office, Biccavole	9866484845	Biccavole Mandal
44	Tahsildar, Gokavaram	Tahsildar 's Office, Gokavaram	8008803194	Gokavaram Mandal
45	Tahsildar, Kadiam	Tahsildar 's Office, Kadiam	9849903901	Kadiam Mandal
46	Tahsildar, Korukonda	Tahsildar's Office, Korukonda	9704429999	Korukonda Mandal
47	Tahsildar, Rajahmundry Rural	Tahsildar's Office, Rajahmundry Rural	9849903860	Rajahmundry Rural Mandal
48	Tahsildar, Rajahmundry Urban	Tahsildar's Office, Rajahmundry Urban	9849903898	Rajahmundry Urban Mandal
49	Tahsildar, Rajanagaram	Tahsildar's Office, Rajanagaram	9849903900	Rajanagaram Mandal
50	Tahsildar, Rangampeta	Tahsildar 's Office, Rangampeta	9849903882	Rangampeta Mandal
51	Tahsildar, Seethanagaram	Tahsildar's Office, Seethanagaram	9581113334	Seethanagaram Mandal
52	Tahsildar, Allavaram	Tahsildar's Office, Allavaram	9849903861	Allavaram Mandal
53	Tahsildar, Amalapuram	Tahsildar 's Office, Amalapuram	9849903888	Amalapuram Mandal
54	Tahsildar, I.Polavaram	Tahsildar 's Office, I.Polavaram	8008803203	I.Polavaram Mandal
55	Tahsildar, Katrenikona	Tahsildar's Office, Katrenikona	8008803199	Katrenikona Mandal
56	Tahsildar, Malkipuram	Tahsildar 's Office, Malkipuram	9849903892	Malkipuram Mandal
57	Tahsildar, Mamidikuduru	Tahsildar's Office, Mamidikuduru	8008803204	Mamidikuduru Mandal
58	Tahsildar, Mummidivaram	Tahsildar's Office, Mummidivaram	9849903897	Mummidivaram Mandal
59	Tahsildar, Razole	Tahsildar 's Office, Razole	9849903891	Razole Mandal
60	Tahsildar, Sakhinetipalli	Tahsildar's Office, Sakhinetipalli	9849903893	Sakhinetipalli Mandal
61	Tahsildar, Uppalaguptam	Tahsildar's Office, Uppalaguptam	8008803200	Uppalaguptam Mandal
62	Tahsildar, Ainavilli	Tahsildar's Office, Ainavilli	9849903105	Ainavilli Mandal
63	Tahsildar, Alamuru	Tahsildar's Office, Alamuru	9849903902	Alamuru Mandal
64	Tahsildar, Ambajipeta	Tahsildar's Office, Ambajipeta	9849903890	Ambajipeta Mandal
65	Tahsildar, Atreyapuram	Tahsildar's Office, Atreyapuram	8008803202	Atreyapuram Mandal
66	Tahsildar, Kothapeta	Tahsilda r's Office, Kothapeta	9849903894	Kothapeta Mandal
67	Tahsildar, P Gannavaram	Tahsildar's Office, P.Gannavaram	9849903896	P.Gannavaram Mandal
68	Tahsildar, Ravulapalem	Tahsildar's Office, Ravulapalem	9849903895	Ravulapalem Mandal
69	Tahsildar, K. Gangavaram (Pamarru)	Tahsildar's Office, K.Gangavaram(Pamarru)	8008803197	K.Gangavaram Mandal
70	Tahsildar, Kapileswarapuram	Tahsildar's Office, Kapileswarapuram	8008803196	Kapileswarapuram Mandal
71	Tahsildar, Mandapeta	Tahsildar's Office, Mandapeta	9849903903	Mandapeta Mandal
72	Tahsildar, Ramachandrapuram	Tahsildar' s Office, Ramachandrapuram	9849903904	Ramachandrapuram Mandal
73	Tahsildar, Rayavaram	Tahsildar's Office, Rayavaram	9849903905	Rayavaram Mandal
74	Tahsildar, Addateegala	Tahsildar's Office, Addateegala	8330969052	Addateegala Mandal
75	Tahsildar, Devipatnam	Tahsildar's Office, Devipatnam	9640588148	Devipatnam Mandal
76	Tahsildar, Gangavaram	Tahsildar's Office, Gangavaram	7901286817	Gangavaram Mandal
77	Tahsildar, Maredumilli	Tahsildar's Office, Maredumilli	9959086952	Maredumilli Mandal
78	Tahsildar, Rajavommangi	Tahsildar's Office, Rajavommangi	7688833328	Rajavommangi Mandal
79	Tahsildar, Rampachodavaram	Tahsildar's Office, Rampachodavaram	9492631832	Rampachodavaram Mandal
80	Tahsildar, Y.Ramavaram	Tahsildar's Office, Y.Ramavaram	6305006949	Y.Ramavaram Mandal
81	Tahsildar, Chintoor	Tahsildar's Office, Chintoor	9494485583	Chintoor Mandal
82	Tahsildar, Kunavaram	Tahsildar's Office, Kunavaram	7331179060	Kunavaram Mandal
83	Tahsildar, VR Puram	Tahsildar 's Office, VR Puram	7331179068	V.R.Puram Mandal
84	Tahsildar, Yetapaka	Tahsilda r's Office, Yetapaka	6304241316	Yeta paka Mandal
85	Tahsildar, Akividu	Tahsilda r's Office, Akividu	9491041467	Akividu Mandal
86	Tahsildar, Bhimavaram	Tahsildar's Office, Bhimavaram	9491041460	Bhimavaram Mandal
87	Tahsildar, Ganapavaram	Tahsildar's Office, Ganapavaram	9491041450	Ganapavaram Mandal
88	Tahsildar, Kalla	Tahsildar's Office, Kalla	9491041456	Kalla Mandal
89	Tahsildar, Palakoderu	Tahsildar's Office, Palakoderu	9491041457	Palakoderu Mandal
90	Tahsildar, Undi	Tahsildar's Office, Undi	9491041459	Undi Mandal
91	Tahsildar, Veeravasaram	Tahsildar's Office, Veeravasaram	9491041458	Veeravasaram Mandal
92	Tahsildar, Achanta	Tahsildar's Office, Achanta	7702279299	Achanta Mandal
93	Tahsildar, Mogaltur	Tahsildar's Office, Mogaltur	9491041466	Mogaltur Mandal
94	Tahsildar, Narasapuram	Tahsilda r's Office, Narasapuram	9491041465	Narsapuram Mandal
95	Tahsildar, Palacole	Tahsildar's Office, Palacole	9491041464	Palacole Mandal
96	Tahsildar, Penugonda	Tahsildar's Office, Penugonda	9491041472	Penugonda Mandal
97	Tahsildar, Penumantra	Tahsildar's Off ice, Penumantra	9491041475	Penumantra Mandal
98	Tahsildar, Poduru	Tahsildar's Office, Poduru	9491041462	Poduru Mandal
99	Tahsildar, Elamanchili	Tahsilda r's Office, Elamanchili	9491041463	Yelamanchili Mandal
100	Tahsildar, Tadepalligudem	Tahsildar's Office, Tadepalligudem	9491041442	Tadepalligudem Mandal
101	Tahsildar, Tanuku	Tahsildar's Office, Tanuku	9491041477	Tanuku Mandal
102	Tahsildar, Attili	Tahsildar's Office, Attili	7993948739	Attili Mandal
103	Tahsildar, Iragavaram	Tahsildar's Office, Iragavaram	9491041476	Iragavaram Mandal
104	Tahsildar, Pentapadu	Tahsildar' s Office, Pentapadu	8121341447	Pentapadu Mandal
105	Tahsildar, Bhimadole	Tahsildar's Office, Bhimadole	9491041441	Bhimadole Mandal
106	Tahsildar, Denduluru	Tahsildar's Office, Denduluru	9491041449	Denduluru Mandal
107	Tahsildar, Eluru Rural	Tahsildar' s Office, Eluru Rural	9491041432	Eluru Rural Mandal
108	Tahsildar, Eluru Town	Tahsildar's Office, Eluru Town	9491041440	Eluru Town Mandal
109	Tahsildar, Nidamarru	Tahsildar's Office, Nidamarru	9491041453	Nidamarru Mandal
110	Tahsildar, Pedapadu	Tahsildar's Office, Pedapadu	9491041444	Pedapadu Mandal
111	Tahsildar, Pedavegi	Tahsildar's Office, Pedavegi	9491041445	Pedavegi Mandal
112	Tahsildar, Unguturu	Tahsildar's Office, Unguturu	9491041448	Unguturu Mandal
113	Tahsildar, Buttayagudem	Tahsildar's Office, Buttayagudem	9491041482	Buttayagudem Mandal
114	Tahsildar, Dwaraka Tirumala	Tahsildar's Office, Dwaraka Tirumala	9491041446	Dwaraka Tirumala Mandal
115	Tahsildar, Jangareddigudem	Tahsildar's Office, Jangareddigudem	9491041480	Jangareddigudem Mandal
116	Tahsildar, Jeelugumilli	Tahsildar's Office, Jeelugumilli	9491041485	Jeelugumilli Mandal
117	Tahsildar, Kamavarapukota	Tahsildar's Office, Kamavarapukota	9491041455	Kamavarapukota Mandal
118	Tahsildar, Koyyalagudem	Tahsildar's Office, Koyyalagudem	9491041481	Koyyalagudem Mandal
119	Tahsildar, Kukunoor	Tahsildar's Office, Kukunoor	9492362623	Kukunoor Mandal
120	Tahsildar, Polavaram	Tahsildar's Office, Polavaram	9491041483	Polavaram Mandal
121	Tahsildar, T.Narsapuram	Tahsilda r's Office, T.Narsapuram	9491041454	T. Narsapuram Mandal
122	Tahsildar, Velairpadu	Tahsildar's Office, Velairpadu	9492360603	Velairpadu Mandal
123	Tahsildar, Chintalapudi	Tahsildar's Office, Chintalapudi	9491041443	Chintalapudi Mandal
124	Tahsildar, Lingampalem	Tahsildar's Office, Lingampalem	9491041452	Lingampalem Mandal

DESIGNATED OFFICERS

I) (i) Revenue Divisional Officer, Chinturu of Alluri Seetharamaraju District, (ii) Revenue Divisional Officer, Kothapeta of Dr.B.R.Ambedkar Konaseema District & (iii) Revenue Divisional Officer, Tadepalligudem of West Godavari District.,

II) All Muncipal Commissioners of Corporations, Municipalities and Nagar Panchayats of Erst-while East and West Godavari Districts.

III) All Mandal Parishad Development Officers of Erst-while East and West Godavari Districts.

IV) All Mandal Educational Officers of Erst-while East and West Godavari Districts and all Deputy Inspector of Schools of Erst-while East and West Godavari Districts

SECOND SCHEDULE

FORM-18 నమూనా–18

(See Rule 31) (31వ నియమం చూడండి)

ELECTION COMMISSION OF INDIA భారత ఎన్నికల సంఘం

Claim for inclusion of name in the Electoral roll for a Graduates' Constituency

పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితాలో పేరు నమోదు కొరకు దరఖాస్తు

To

The Electoral Registration Officer, (Graduates) Constituency

ఓటరు నమోదు అధికారి గారికి.....(పట్టభద్రుల) నియోజకవర్గం

SPACE FOR PASTING ONE RECENT UNSIGNED PASSPORT SIZE PHOTOGRAPH SIZE (4.5 CM x 3.5 CM) SHOWING FRONTAL VIEW OF FULL FACE WITH THIS BOX
పూర్తి ముఖము కనిపించే విధంగా (4.5 సెం.మీ. x 3.5 సెం.మీ.) ఒకటిన్ పాస్‌పోర్ట్ సైజు ఫొటో ఒకదానిని అతికించండి.

Sir,

I request that my name be registered in the electoral roll for the above (Graduates) Constituency

నా పేరును.....

(పట్టభద్రుల) నియోజకవర్గం ఓటర్ల జాబితాలో నమోదు చేయపలసినదిగా కోరుచున్నాను.

1. The particulars are: / వివరాలు:-

Full Name
పూర్తి పేరు

Father's/Mother's/Husband's Name (in full)
తండ్రి/తల్లి/భర్త పేరు (పూర్తిగా)

Qualification అర్హత..... Sex

Occupation వృత్తి..... లింగం.....

House address (Place of ordinary residence) ఇంటి చిరునామా (సాధారణ నివాస ప్రదేశం)

House/Building/Apartment No. గృహం/భవనం/అపార్ట్‌మెంట్ నెంబరు:	Street/Mohalla వీధి/ముహల్లా
Town/Village పట్టణం/గ్రామం	Post Office పోస్టాఫీసు
Police Station/Tahsil/Taluqa/Mouza పోలీసు స్టేషను/తహశీల్/తాలూకా/మౌజా	
District జిల్లా	State రాష్ట్రం

Age వయసు..... Years సంవత్సరాలు Months నెలలు Date of Birth పుట్టినతేది D D / M M / Y Y Y Y

Disability (if any): (Tick appropriate box) (Optional Field) వైకల్యం (ఉంటే): (సముచిత గడిని టిక్ చేయండి) (ఐచ్ఛిక అంశం)

☐ Visual impairment దృష్టిలోపం ☐ Speech & Hearing Disability మూట & వినికిడి వైకల్యం ☐ Locomotar Disability లోకో మోటార్ వైకల్యం ☐ Other ఇతరములు

Whether registered as an elector for any assembly constituency.....

If yes, the mention the following

ఏ శాసనసభ నియోజకవర్గంలోనైనా ఓటరుగా నమోదు చేయబడినారా అవును అయితే ఈ క్రింది వాటిని తెలపండి.....

(a) Number and Name of the Assembly Constituency .....
(ఎ) శాసనసభ నియోజకవర్గం నెంబరు మరియు పేరు

(b) Part/Polling Station No. (if known) .....
(బి) భాగం/పోలింగు స్టేషను నెం. (తెలిస్తే)

(c) Date of Birth D D / M M / Y Y Y Y
(సి) పుట్టిన తేది

(d) EPIC Number (if any) .....
(డి) ఓటరు ఫొటో గుర్తింపు కార్డు నెంబరు (ఏదైనా)

Aadhaar Details (Please tick the appropriate box)
ఆధార్ వివరాలు (దయచేసి తగిన గడిని టిక్ చేయండి)

(a) (ఎ) ☐ Aadhaar Number ఆధార్ సంఖ్య or

(b) (బి) ☐ I am not able to furnish my Aadhaar Number because i don't have Aadhaar Number
నాకు ఆధార్ సంఖ్య లేనందున నా ఆధార్ సంఖ్యను సమకూర్చలేకపోతున్నాను

Contact Number: సంప్రదించు ఫోన్ నెంబరు

Mobile NO. (optional) (1) మొబైల్.....

Landline (2) ల్యాండ్ లైన్.....

Email Id (if any) ఇ-మెయిల్ ఐడి (ఏదైనా).....

2. *I am a Graduate of the..... University having passed the Degree/Diploma Examination in the year.....
నేను.....సంవత్సరంలో డిగ్రీ/డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణత సాధించినందున..... విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడనైతిని.

OR/లేదా

* I am in possession of a Diploma/Certificate in..... which is qualification equivalent to that of a Graduate University in India having passed the Examination for the Diploma/Certificate in the year.....
నేను భారతదేశంలో విశ్వవిద్యాలయపు ఒక గ్రాడ్యుయేట్ అర్హతకు సమానమైన..... డిప్లొమా/సర్టిఫికెట్‌ను కలిగివున్నాను ..... సంవత్సరంలో జరిగిన పరీక్షలో ఉత్తీర్ణుడనైతిని.

3. In support of my claim as being a Graduate in possession of the above Diploma/Certificate. I submit herewith.....
పట్టభద్రునిగా ఉండటం/ పై డిప్లొమా/ సర్టిఫికెట్‌ను కలిగి ఉన్ననే నా క్లయింటుకు మద్దతుగా ఈ క్రింది వాటిని సమర్పిస్తున్నాను.

4. ** My Name has not been included in the electoral roll for this or any other Graduates' Constituency
నా పేరు ఈ పట్టభద్రుల నియోజకవర్గం లేదా మరే ఇతర పట్టభద్రుల నియోజకవర్గంలో చేర్చబడియుండలేదు

OR/లేదా

**My name has been included in the electoral roll for the..... Graduate's Constituency under the address given below and i request that it be deleted from that roll:-
ఈ క్రింద పేర్కొన్న చిరునామాలోని..... పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో నా పేరు నమోదయింది అందువల్ల ఆ జాబితా నుండి తొలగించబడినదిగా కోరుచున్నాను.

5. I declare that i am a citizen of India and that all the particulars given above are true to the best of my knowledge and belief
నేను భారతదేశ పౌరుడినని మరియు పైన తెలిపిన వివరాలు నాకు తెలిసినంత వరకు నా విశ్వాసం మేరకు వాస్తవమని ధ్రువీకరిస్తున్నాను.

Place.....
స్థలము

Date.....
తేది

Signature of Claimant
క్లెయిందారుని సంతకం

(మిగతా 8వ పేజీలో)

(c) eenadu

నేలకొరిగినా నిలదొక్కుకుని..

అత్తిలి ఆర్టీసీ బస్టాండు ఆవరణలోని కానుగచెట్టు రెండేళ్ల కిందట ఈదురుగాలులకు నేలకొరిగింది. దానిని తొలగించకుండా అలాగే వదిలేయడంతో కాలానుగుణంగా మళ్లీ చిగురించి, చెట్టుగా ఎదుగుతోంది. -ఈనాడు, అత్తిలి

పాఠశాలలకు పూర్వవైభవం

ఈనాడు డిజిటల్, భీమవరం, అత్తిలి, నిడమర్రు, న్యూస్‌టుడే: అక్షరాలు దిద్దించి ఎందరినో ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత ప్రభుత్వ పాఠశాలలది. కాన్వెంట్లు, ప్రైవేటు పాఠశాలలు లేనిరోజుల్లో తన ఒడిలో చదువుకున్న ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అలాంటి వాటిని గత వైకాపా ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో నిర్వీర్యం చేసింది. కొన్ని ప్రభుత్వ బడులు పిల్లలు లేక వెలవెలబోతుంటే... మరికొందరు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదవాల్సి వస్తోంది. పాఠశాలల విలీనాన్ని రద్దు చేసి ప్రభుత్వ బడులకు పూర్వవైభవం తెచ్చేందుకు ఎన్డీయే ప్రభుత్వం చర్యలు చేపట్టడంపై ఉద్యోగ సంఘాలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

3, 4, 5 తరగతులు వెనక్కి తీసుకురావడంపై హర్షం

ఉమ్మడి జిల్లాలో ఇలా..

జిల్లా	ప్రాథమిక	ప్రాథమికోన్నత	ఉన్నత
పశ్చిమ గోదావరి	1,062	83	207
ఏలూరు	1,346	199	262

రద్దయిన ఆరు రకాల బడులు.. వైకాపా హయాంలో తీసుకొచ్చిన శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలు పూర్వ ప్రాథమిక విద్య (పీపీ)-1, పీపీ-2 బోధించే అంగన్‌వాడీలు; ఒకటి, రెండు తరగతులు బోధించేవి ఫౌండేషన్ పాఠశాలలు; 1-5 తరగతులు నిర్వహించేవి ఫౌండేషన్ ప్లస్; 3-8 తరగతులు నిర్వహించేవి ప్రీ హైస్కూళ్లు, 3-10 తరగతులు నిర్వహించేవి హైస్కూళ్లు, 3 నుంచి ఇంటర్మీడియట్ వరకు హైస్కూలు ప్లస్‌గా విభజించారు. వీటిని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలుగా మార్చనున్నారు.

ఉపాధ్యాయుల్లో నిర్వేదం.. జీవో 117తో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగిపోగా, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న అనేక బడులు మూతబడ్డాయి. అదనపు పని భారం, ఒత్తిడితో ఉపాధ్యాయుల్లో నిర్వేదం నింపింది. ఉపాధ్యాయులను మిగులు చూపుతూ ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేశారు. క్షేత్రస్థాయిలో సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా చేపట్టడంతో తరగతి గదులు లేకపోవడం, ఉపాధ్యాయుల కొరతతో ఆరుబయట, వరండాల్లోనే నేటికీ తరగతులు నిర్వహిస్తున్నారు. నాడు-నేడు అంటూ అదనపు తరగతులు నిర్మాణాలు చేపట్టినా పూర్తయిన దాఖలాలు లేవు.

ఉమ్మడి సేవా నిబంధనలకు విఘాతం కలిగించొద్దు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ఉమ్మడి సేవా నిబంధనలకు విఘాతం కలిగించవద్దని ఏపీ ఎంఈవో-2ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో క్లస్టర్ సముదాయాల ఏర్పాటుతో అదనపు ప్రయోజనం లేకపోగా కొత్త సమస్యలు ఏర్పడతాయన్నారు. ఉమ్మడి సేవా నిబంధనల సమస్య పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు వస్తాయని తెలిపారు.

నేటి నుంచి పవరుపేట రైల్వే గేటు మూసివేత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రైల్వే ట్రాక్ మరమ్మతుల నిమిత్తం ఈ నెల 30 నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు స్థానిక పవరుపేట రైల్వే గేటు మూసి వేయనున్నట్లు ఏలూరు రైల్వే స్టేషన్ ఇన్‌ఛార్జి రమేశ్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న హృదయరాజు

మధ్యంతర భృతి ప్రకటించాలి: ఏపీటీఎఫ్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్-1938 రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు కోరారు. ఆదివారం ఏలూరులో నిర్వహించిన సంఘ జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు డీఏ బకాయిలు చెల్లించాలన్నారు. ఉపాధ్యాయులకు పనిభారాన్ని తగ్గించాలన్నారు. అక్టోబరు 6, 7, 8 తేదీల్లో విజయనగరంలో సంఘం రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. సమావేశంలో సంఘం అకడమిక్ కమిటీ కన్వీనర్ జి.కృష్ణ, నాయకులు జి.ప్రకాశ్, పి.రత్నంబాబు, జి.మోహన్‌రావు, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ విషయమై పలు హిందూ సంఘాలు, కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఏలూరు అగ్నిమాపక కేంద్రం కూడలిలో ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీయడం సరికాదని, లడ్డూ ప్రసాదం కల్తీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని, ఆలయాలకు రక్షణ కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీఎన్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు రాజనాల రామచంద్రరావు, వేణు, విశ్వహిందూ పరిషత్, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు.

లడ్డూ కల్తీతో మంట కలిసిన ఆంధ్రుల ప్రతిష్ఠ

టెక్కలి, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీతో ఆంధ్రుల పరువు, ప్రతిష్ఠ దిగజార్చారని ఏలూరుకు చెందిన యజ్ఞవల్క్య రాజాశ్రమ పీఠాధిపతి, భారతీయ ధర్మ పరిషత్తు జాతీయ అధ్యక్షుడు కృష్ణచరణానంద భారతి అన్నారు. విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో టెక్కలి వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో తిరుమల లడ్డూ కల్తీపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని భ్రష్టు పట్టించారని, ధర్మాన్ని ఆరాధించే వారంతా అంతర్మథనంలో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తితిదే గోశాలలు నిర్వహించి స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని కోరారు. హైందవ ధర్మాన్ని వైకాపా ప్రభుత్వం అవహేళన చేస్తూనే వచ్చిందని, అన్యమతస్తులను కీలక స్థానాల్లో నియమించి పెద్దఎత్తున కుట్రలు చేశారని ఆరోపించారు.

2న ఉద్యమ అధ్యయన తరగతులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 2న ఉద్యమ అధ్యయన తరగతులను ఏలూరులో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామారావు, బి.రెడ్డిదొర ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు- విద్యా రంగంపై ప్రభావం, విద్యారంగ సమస్యలు, ఏపీటీఎఫ్- దృక్పథం, పని విధానం అంశాలపై ఉపన్యాసాలుంటాయన్నారు. వక్తలుగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల, ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగవరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బీఏ సాల్మన్ రాజు హాజరవుతారని పేర్కొన్నారు. సంఘం జిల్లా ఉప కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, మండల, పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.

ఒకటిన దీక్షల విజయవంతానికి పిలుపు

వికృత చాటుతున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబరు 1న నిర్వహించనున్న నిరసన దీక్షలను విజయవంతం చేయాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీవైఎల్ తదితర సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు మాట్లాడారు. లాభాల బాటలో ఉన్న ఉక్కు పరిశ్రమను కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రైవేటుపరం చేయాలని చూస్తోందన్నారు. దీన్ని అందరూ వ్యతిరేకించాలన్నారు. సమావేశంలో నాయకులు కె.నాని, టి.బాబూరావు, కె.లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

వస్తూ వస్తూ అన్నీ తెచ్చుకున్నారు!

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో ఇటీవల బదిలీ అయిన ఓ అధికారి తాను అప్పటివరకు పనిచేసిన కార్యాలయంలోని తన ఛాంబర్లో ఉన్న కుర్చీ, టేబుల్, ఏసీని బదిలీ అయిన చోటుకు తెచ్చుకున్నారు. అక్కడికి వచ్చిన మరో అధికారికి కుర్చీ, టేబుల్ లేక పోవడంతో ఆయన అవాక్కయ్యారు. కిందిస్థాయి అధికారులు, సిబ్బంది అప్పటికప్పుడు హడావుడిగా కుర్చీ, టేబుల్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆకివీడులో పని చేస్తున్న ఓ ఏడీ ఈని ఏలూరు రూరల్‌కు బదిలీ చేశారు. ఆయన రెండు రోజుల కిందట ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఆకివీడు నుంచి వచ్చేటప్పుడు సామాన్లు తన వెంట తెచ్చుకున్నారు. ఈ విషయం ఆనోటా ఈనోటా అందరికీ తెలిసి ఉమ్మడి జిల్లా విద్యుత్తు శాఖలో చర్చనీయాంశమైంది.

వ్యాధి నిర్ధారణకు కిట్ల కొరత!

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యంలో సికిల్‌సెల్ ఎనీమియా బాధితులను గుర్తించడానికి ప్రాథమిక పరీక్షలు చేసేందుకు అవసరమైన కిట్ల కొరత నెలకొంది. కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని బుట్టాయగూడెం, పోలవరం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 0-40 ఏళ్ల మధ్య వయసు కలిగిన గిరిజనులకు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నిర్ధారణ పరీక్షలకు సర్వే చేపట్టారు. తొలుత ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం కింద మారుమూల గ్రామాల్లోని కొండరెడ్డి తెగ గిరిజనులకు ఈ పరీక్షలు చేసేందుకు కార్యాచరణ చేపట్టారు. మొత్తం 10,942 మంది ఉండగా, వారిలో 0-40 ఏళ్ల మధ్య వయసు కలిగిన 6,150 మందికి పరీక్షలు పూర్తి చేశారు. వీరిలో ఒకరికి వ్యాధి లక్షణాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఆ తరువాత ఈ వయసు కలిగిన వారందరికీ పరీక్షలు చేయాలని నిర్దేశించారు. మొత్తం 89,180 మంది ఉండగా, వీరిలో 83,283 మందికి ప్రాథమిక పరీక్షలు చేశారు. మిగిలిన వారికి చేసేందుకు కిట్లు రావాల్సి ఉంది. ఇప్పటి వరకు పరీక్షలు పూర్తయిన వారిలో వ్యాధి లక్షణాలు బయటకు తెలియని వారు 788 మంది ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. వ్యాధి లక్షణాలు ఉన్న 128 మందిని గుర్తించారు.

గిరిజన గ్రామంలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మార్గదర్శకాల కోసం

ప్రాథమిక పరీక్షల్లో వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించిన వారికి పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు నమూనాలు ఎక్కడికి పంపాలి అనే విషయమై మార్గదర్శకాల కోసం సిబ్బంది ఎదురు చూస్తున్నారు. కాగా గతంలో ఈ పరీక్షలు చేయించుకుని వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయిన వారు 32 మంది ఉన్నట్లు చెబుతున్నారు. కిట్లు రాగానే ప్రాథమిక పరీక్షలు పూర్తి చేస్తామని, పూర్తిస్థాయి పరీక్షలకు మార్గదర్శకాలు రాగానే నమూనాలు పంపుతామని ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో సురేశ్‌కుమార్ తెలిపారు.

వైతు సంఘం బలోపేతానికి కృషి

మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో రైతు సంఘాన్ని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ద్వారకాతిరుమల యాదవ కల్యాణ మండపంలో మూడ్రోజుల పాటు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర స్థాయి కార్యకర్తల శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా రైతాంగ సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరద నష్టాలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వరి పంటకు ఎకరాకు రూ.25 వేలు, ఉద్యాన, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పెట్టుబడి రాయితీ ఇవ్వాలని కోరారు. బీమా పరిహారం కూడా అందజేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతుల పంట రుణాలు మాఫీచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాస్, జొన్న శివశంకరరావు, కె.మోహన్‌రావు, ఆకుల హరేరామ్ తదితరులు పల్గొన్నారు.

ఒకటి నుంచి గాంధీ జయంతి ఉత్సవాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ గాంధీ స్మారక నిధి, సర్వోదయ మండలి సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబరు ఒకటి నుంచి మహాత్మా గాంధీ స్మారక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సర్వోదయ మండలి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు ఒకటిన భీమవరంలోని క్విట్ ఇండియా స్తూపం వద్ద అహింస ప్రతిజ్ఞ, శాంతి ప్రదర్శన, సేవా తత్పరులకు గాంధీ స్మారక పురస్కారాలు, ఉమ్మడి జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. 2న పెదనిండ్రకొలనులోని గాంధీ భవనంలో మహాత్ముడి విగ్రహానికి క్షీరాభిషేకం, సర్వమత ప్రార్థనలు, శాంతిసేన ప్రదర్శన, గాంధేయవాదులకు పురస్కారాలు, విద్యార్థులకు బాపూజీ ఉత్తమ పురస్కారాలు అందజేస్తామని తెలిపారు. చాగల్లు మండలం మల్లవరంలోని గాంధీ స్మారక కేంద్రంలో గాంధీ గీత్ కార్యక్రమం, దాతలకు గాంధీ స్మారక పురస్కారాలు, విద్యార్థులకు గాంధీ స్ఫూర్తి పురస్కారాలు, స్వచ్ఛభారత్ ప్రదర్శన, శాంతి ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వివరించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి మా.లలో)

వెనోబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -116 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

సగటు వర్షపాతం 2.1 మి.మీ.

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో శనివారం ఉదయం 8.30 నుంచి ఆదివారం ఉదయం 8.30 గంటల మధ్య 2.1 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు ఇన్‌ఛార్జి సీపీవో బి.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల వారీగా.. జంగారెడ్డిగూడెం 15.2, ముదినేపల్లి 11.2, జీలుగుమిల్లి 10.4, కొయ్యలగూడెం 8.2, నూజివీడు 4.8, కుక్కునూరు 4.2, పెదపాడు 3.4, బుట్టాయగూడెం 1.0, భీమడోలు 0.8, నిడమర్రు 0.4 మి.మీ. చొప్పున వర్షం కురిసినట్లు వివరించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

REAL ESTATE

PLOT FOR SALE

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం పశువుల హాస్పటల్ ఎదురుగా కాలేజ్ రోడ్డులో తూర్పు, దక్షిణం రోడ్డు గల 12 1/2 సెంట్లు విడిగా గాని ఏక మొత్తముగా గాని అమ్మబడును. ✆ 88851 17288, 98480 31291.

జంగారెడ్డిగూడెం చిదంబరం హాస్పటల్ రోడ్‌లో నార్త్‌ఫేసింగ్ 350 గ॥, 240 గ॥ స్థలములు DLPO ఆఫీస్ వద్ద, రాజారావు గారి గొడౌన్ ప్రక్కన ఉత్తరం రోడ్‌గల 600 చ॥గ॥ అమ్మకం. ✆ 63051 85286.

JOBS

హైదరాబాద్ స్టార్ హోటల్స్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలో బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూమ్, ఫుడ్ ఇన్ పాస్ ఫ్రీ. శాలరీ: 16000-25000. Ph: 9550110629, 8466882075

VISA ఉన్న ఆయా (Age 40 సం॥ - 50 సం॥) కావలెను. ఆమెరికాలోని అట్లాంటలో పనిచేయుటకు బాధర బందీలేని వారు కావలెను. 93464 41024.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు పర్మనెంట్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

Hyd లో 24 గం॥ శ్రీమంతుల ఇళ్లలో పనిచేయుటకు Exp. బార్యాభర్త కపుల్స్ కా॥ భర్త, మగ పేషెంట్‌కి సేవ, భార్య ఇంటి, వంటపనికి (30-40 సం॥), జీ: 28-32 వేలు+ రూం ఫ్రీ. ✆ 9949053822.

BUSINESS SERVICES

శ్రీనేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు పర్మనెంట్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18 K. ✆ 85203 80099, 85208 74499.

MARKETING/ SALES

ప్రముఖ కంపెనీలో: మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను. ✆ 83282 77447, 79890 59301, 80747 59794.

FACULTY/ TEACHERS

Wanted Teachers: English-Classes (1 to 5) Salary 10K to 15K, English - Classes (6 to 8) Salary 15K to 20K, English - Classes (8 to 10) Salary 25K to 30K. We Require Experienced and Dedicated Faculty. Contact. ✆ 79811 80033, 91767 67329.

CATERING

రాయపూర్ (ఛత్తీస్‌గఢ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు మెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాన్ని బట్టి. సంప్రదించండి - 9425203443

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి వ్యవహారంలో ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర

★ For the Information of Trade & Industry
జిల్లా కేంద్రం ఏలూరు నగరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పనుల నిమిత్తం నిత్యం వేలాది మంది వచ్చి వెళ్తుంటారు. అంతర్గత రహదారులు అధ్వానంగా మారడంతో నగర ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల

రమామహల్ కూడలి రోడ్డులో గోతులమయం

ఆర్‌ఆర్‌పేట వేంకటేశ్వరస్వామి గుడి ముందు రోడ్డు ఇలా..

నుంచి వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌ఆర్‌పేట ప్రధాన రహదారి మొత్తం గుంతలమయమే. రోడ్డు బాగుంటే ఆ చివరి నుంచి ఈ చివరకు అయిదు నిమిషాల్లో వెళ్లే వాహనాలకు ఇప్పుడు 30 నిమిషాలు పడుతోంది. ఆసుపత్రులు, దుకాణాలున్న ఈ మార్గంలో నిత్యం ప్రజలు పెద్దఎత్తున రాకపోకలు సాగిస్తుంటారు. ఇక వంగాయగూడెం, గన్‌బజారు, ఫోర్త్ ఎంప్లాయీస్ కాలనీ, అశోక్‌నగర్, తూర్పువీధి, వైకలూరు, చాటపర్రు రోడ్లు, మెయిన్‌బజారు, గాంధీ మైదానం నుంచి కోటి బ్బుకు వెళ్లే దారి, రామకోటి, తంగెళ్లమూడి. . ఇలా పలు రహదారులు గుంతలమయంగా మారాయి. వీటిని త్వరితగతిన బాగు చేయించాలని నగర ప్రజలు కోరుతున్నారు.

ఆ నిధులు ఏమయ్యాయో!

వైకాపా ప్రభుత్వ హయాంలో నగరంలోని రోడ్ల అభివృద్ధి, మరమ్మతులకు రూ.కోటి మంజూరు చేశారు. దఫదఫాలుగా టెండర్లు పిలిచి పనులు చేశారు. అయితే అరకొరగా చేయడంతో మళ్లీ దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల మార్చి 31కి నిధులు మురిగిపోయే పరిస్థితి ఉన్నందున రాత్రికి రాత్రే రోడ్లను బాగు చేయడం, గుంతలు పూడ్చటం వంటివి చేశారు. నాణ్యత ప్రమాణాలను పాటించలేదన్న ఆరోపణ ఉంది.

ఉప్పాకపాడు చెక్‌పోస్ట్ సమీపంలో..

అడుగుకో గుంత.. గజానికో మడుగు

బాదంపూడి (ఉంగుటూరు), న్యూస్‌టుడే: వర్షం వచ్చిందంటే చాలు ఈ మార్గంలో రాకపోకలకు వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. అడుగుకో మడుగు. గజానికో గుంత ఉండటంతో ఎటు వెళ్తే ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రహదారులపై గుంతల ఉండటం చూశాం కానీ బాదంపూడి నుంచి తాడేపల్లిగూడెం వెళ్లే ర.భ. మార్గాన్ని గుంతల మధ్య వెతుక్కోవాల్సిన పరిస్థితి. గోతుల్లో పడి ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతుండగా.. ఆటోలు, బస్సులు, కార్లు, ఇతర వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. ఈ కారణంగా చాలామంది వాహనదారులు జాతీయ రహదారి మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. బాదంపూడి నుంచి ఉప్పాకపాడు చెక్‌పోస్టు వరకు గోతులు పూడ్చేందుకు రూ.40 లక్షలు మంజూరయ్యాయని, టెండర్లు పిలుస్తున్నామని ర.భ.శాఖ జేఈ భాస్కరరావు తెలిపారు.

బాదంపూడి కాళీకృష్ణ ఆశ్రమం వద్ద..

35 రహదారుల గుర్తింపు

ప్రస్తుతం నగరంలో రహదారుల మరమ్మతులకు రూ.50 లక్షలు కేటాయించారు. మొత్తం 35 రోడ్ల గుంతలు పడినట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొత్తగా మరికొన్ని చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. వీటిలో నీరు చేరి అడుగు ముందుకు అడుగు వేయడానికి వీలు పడటంలేదు. ఈ విషయమై నగర కమిషనర్ భానుప్రతాప్ మాట్లాడుతూ త్వరలో అంతర్గత రహదారులకు మరమ్మతులు చేపడతామన్నారు. అనంతరం మరికొన్ని రోడ్ల పనులు చేపట్టి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూస్తామన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ

నిడమర్రు, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్రపై జిల్లా స్థాయిలో ఈ నెల 28న ఏలూరులో నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారని పత్తేపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీవీ సత్యనారాయణ తెలిపారు. వ్యాసరచనలో జి.కీర్తన ప్రథమ, పక్కృత్వంలో ఆర్.లిఖిత తృతీయ స్థానాలు సాధించారన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థినులు, గైడ్ టీచర్ సుబ్బరాజును ఎంఈవోలు శేష, బాలయ్య, సర్పంచి సాయిప్రియ, ఉప సర్పంచి కొండ్రాజు, ఎస్‌ఎంసీ అధ్యక్షురాలు దేవి తదితరులు అభినందించారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం: చింతమనేని

మహిళ సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రభాకర్

దుగ్గిరాల (పెదవేగి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం నుంచి వచ్చిన పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ త్వరలో పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సుదర్శన మహాశాంతి హోమం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా ఏలూరు జూట్‌మిల్లు సమీపంలోని ధర్మభేరి ప్రాంగణంలో జనసేన నాయకుడు నారా శేషు దంపతులు నిర్వహిస్తున్న శ్రీనివాస వైభవోత్సవాల్లో భాగంగా ఆదివారం సుదర్శన మహాశాంతి హోమం చేశారు. గోవిందమాలలు ధరించిన జనసేన నాయకులు, వీరమహిళలు, భక్తులు పాల్గొన్నారు.

హోమంలో పాల్గొన్న నారా శేషు తదితరులు

ఆర్యవైశ్య సంఘం సేవలు అభినందనీయం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రి సహకారంతో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మ వారి సత్రంలో ఆదివారం గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే బడేటి చంటి శిబిరాన్ని ప్రారంభించారు. 180 మంది రోగులకు వైద్యులు సేవలు అందించారు. ఉచితంగా ఈసీజీ, 2డి ఎకో, రక్త పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏలూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం సేవలు అభినందనీయమన్నారు. ఎమ్మెల్యేకు సంఘం తరపున జ్ఞాపిక అందజేసి సత్కరించారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాస్, అధ్యక్షుడు దివ్వెల జయబాబు, వాసవి సుబ్బారావు, కె.కె.గుప్తా, మద్దుల రవికుమార్, కురాళ్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కాపుల సంక్షేమానికి కృషి చేస్తా.. ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కాపుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యుడు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఏలూరులో ఆదివారం కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కాపులు ఐక్యంగా ఉంటూ అభివృద్ధి దిశగా పయనించాలన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ల నిర్వహణకు సంఘం ఆధ్వర్యంలో రూ.50 వేల నమూనా చెక్కును ఎమ్మెల్యేకు అందజేశారు. నాయకులు కె.శ్రీనివాసరావు, పి.శ్రీరాములు, పి.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వైఎంహెచ్‌ఏ ఆధ్వర్యంలో నగరంలోని సంస్థ హాల్లో ఆదివారం నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరి సంగీత ప్రియులను అలరించింది. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పక్కలు మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతం మనిషి జీవితంలో ఔషధంగా ఉపయోగపడుతుందని, మనసుకు ఉత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. విజయవాడకు చెందిన మల్లాది శివానంద యశస్వి ఆలపించిన కృతులు వీక్షకులను తన్మయత్వంలోకి తీసుకెళ్లాయి. మల్లాది కుమారి వయొలిన్, సింధు రాజేశ్వరి మృదంగం, అరవింద్ కార్తీక్‌లు వాయిద్య సహకారం అందించారు. అరవింద్, కార్తీక్‌ల వాయిద్య సహకారం, హనుమంతరావు ఘటం అద్భుతంగా సాగి కళాభిమానులను రంజింపజేశాయి. కళాకారులను సంస్థ తరపున సత్కరించారు. కేవీఎస్ ట్రస్టు తరపున జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన డాక్టరు గుడిపాటి లలితా శర్మ, యర్రా సోమలింగేశ్వరరావులను సత్కరించారు. వైఎంహెచ్‌ఏ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వర రావు, కళారత్న కె.వి.సత్యనారాయణ, కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, సభ్యులు పాల్గొన్నారు.

నేడు సొసైటీ మహాజన సభ

ఉంగుటూరు, న్యూస్‌టుడే: చేబ్రోలు విశాల సహకార సంఘం (సొసైటీ) మహాజన సభ నారాయణపురంలోని కార్యాలయంలో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి నిర్వహించనున్నట్లు సీఈవో యర్ర శ్రీనివాస్ తెలిపారు. పర్సన్ ఇన్‌ఛార్జి కురిచేటి నరసింహమూర్తి అధ్యక్షతన జరిగే సమావేశానికి రైతులు హాజరుకావాలని కోరారు.

పురుగు మందు తాగి ఆటో డ్రైవర్ మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పురుగు మందు తాగి ఓ ఆటో డ్రైవరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు మండలం జాలిపూడికి చెందిన కాంద్రు సీతయ్య (50) ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్నారు. కొద్ది రోజుల కిందట భార్య సీతయ్యతో గొడవ పడి పుట్టింటికెళ్లింది. అప్పటినుంచి ఒక్కడే ఉంటున్నారు. ఆదివారం పెదవేగిలో ఉంటున్న కుమార్తె ఇంటికి వెళ్లారు. మార్గం మధ్యలో పురుగు మందు తాగి ఆ విషయాన్ని కుమార్తె, అల్లుడితో చెప్పారు. వారు సీతయ్యను ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకొచ్చారు. అత్యవసర విభాగంలో వైద్యులు చికిత్స అందిస్తుండగా మృతి చెందారు. సీతయ్య అప్పుల పాలై ఆర్థికంగా కొంత ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది.

చికిత్స పొందుతూ వ్యక్తి..

భీమడోలు, న్యూస్‌టుడే: పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం చనిపోయినట్లు భీమడోలు పోలీసులు తెలిపారు. భీమడోలు మండలం పాత అంబరుపేటకు చెందిన కొడుదుల వెంకటరావు (53) అనారోగ్యంతో బాధ పడుతూ జీవితంపై విరక్తి చెంది శనివారం సాయంత్రం పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతనిని చికిత్స కోసం తొలుత భీమడోలు సీహెచ్‌సీకి, అనంతరం విజయవాడ వైద్యశాలకు తీసుకెళ్లారు. ఏఎస్సై వెంకటేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖాళీ స్థలాలు.. మురికి కూపాలు

జయప్రకాశ్ నగర్ వాసులకు ఇక్కట్లు

ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు

నిలిచిన మురుగు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు నగర ప్రజలకు ఖాళీ స్థలాల సమస్య ఇబ్బందికరంగా మారింది. శివారుతో పాటు ప్రధాన ప్రాంతాల్లోనూ సమస్య ఎదురవుతోంది. ఒకటో డివిజన్ కోడేలు రహదారి జయప్రకాశ్ నగర్లోని ఖాళీ స్థలాల్లో వాన నీటితో పాటు సమీప గృహాల నుంచి వెలువడే వ్యర్థజలం నిల్వ ఉంటోంది. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి మురికికూపంగా మారడంతో దోమల ఉద్ధృతి పెరుగుతోంది. ప్రస్తుతం నగరంలో విషజ్వరాలు ప్రబలుతుండటానికి ఖాళీ స్థలాలు కూడా కారణమని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రాత్రి పూట ఖాళీస్థలాల నుంచి సర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. పక్కా డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడం సమస్య తీవ్రతకు కారణమవుతోంది. ఖాళీ స్థలాలతో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి నగర పాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్తే.. యజమానులకు తాఖీదులు జారీ చేస్తున్నామని చెబుతున్నారే తప్ప పరిష్కారం చూపడం లేదు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

వైభవంగా గంగానమ్మ సంబరాలు

కొత్తపేట గంగానమ్మ

చిన్నారుల కోలాట ప్రదర్శన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరులోని పలు ప్రాంతాల్లో గంగానమ్మ సంబరాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి అభిషేకాలు చేసి చద్ది పరమాన్నాన్ని కుంభంగా పోసి నివేదన చేశారు. నగరాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. విచిత్ర వేషధారుల ప్రదర్శనలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. గానుగులపేటలోని గంగనమ్మ, మహాలక్ష్మమ్మ, వినుకొండ వెంకమ్మ, పోతురాజు బాబులకు భక్తులు అభిషేకాలుచేశారు. విశేష అలంకరణలు చేశారు. కొత్తపేట గౌరీపరమేశ్వర ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయంలోని గంగానమ్మకు 108 మంది భక్తులు కలశాలతో తీసుకొచ్చిన జలాలతో అభిషేకం చేశారు. బావిశెట్టి వారిపేటలోని కనకదుర్గమ్మ, భూలోకమ్మ, గంగానమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. వి.వి.నగర్‌లో పోతురాజుబాబు, గంగానమ్మ సంబరాలు నిర్వహించారు. జనసేన నాయకుడు రెడ్డి అప్పలనాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

గుండె వైద్య సేవలు

పూళ్ల: శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు

భీమడోలు, న్యూస్‌టుడే: ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమడోలు మండలం పూళ్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్, ఏలూరుకు చెందిన రితేష్ హార్ట్ కేర్ వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ పి.రితేష్ గుండె పరీక్షలు, డాక్టర్ జి.తేజస్వి కంటి పరీక్షలు నిర్వహించారు. ఎన్.సి.ఆర్.సి. వైస్‌ఛైర్మన్ మంజుభార్గవి, దక్షిణ భారత ఛైర్‌పర్సన్ సుమకుమారి, జిల్లా ఛైర్మన్ లింగం పల్లి నాగమణి కంఠ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు లయన్స్ క్లబ్, వాసవి సుబ్బారావు, సీతారాజ్యలక్ష్మి ఛారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు సుబ్బమ్మదేవి ఉన్నత పాఠశాలలో ఆదివారం గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు బీపీ, మధుమేహం, ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు చేశారు. వైద్యుడు ప్రసన్న కుమార్ వైద్య సేవలు అందించారు. గుండె పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పీఎం జేఎఫ్ లయన్ కాకరాల వేణుబాబు శిబిరాన్ని ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు మల్లవల్లి చలపతిరావు, కార్యదర్శి కంది బాలకృష్ణ, కోశాధికారి తమ్మిన సాయికృష్ణ సుహాస్ తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు న్యూస్‌టుడే: దెందులూరులోని బీఆర్‌డీ నర్సింగ్ కళాశాలలో ఆదివారం ప్రపంచ హృదయ దినోత్సవం నిర్వహించారు. కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకుని, జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకోవాలన్నారు. హృదయ చిత్రాలను ప్రదర్శించారు.

దంత వైద్యం.. ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సత్రంపాడు వాకర్స్ అసోసియేషన్, డాక్టర్ దిరిశాల వరప్రసాద్ ఆధ్వర్యంలో సత్రంపాడులో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు దిరిశాల మధుచంద్ర, జాహ్నవిలు వైద్య సేవలందించారు. వాకర్స్ అసోసియేషన్ సహకారంతో మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అసోసియేషన్ ఫస్ట్ ఇంటర్నేషనల్ ఏపీపీ ఆంజనేయులు, క్లబ్ అధ్యక్షుడు ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు కోటేశ్వరరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాట్నాలమ్మకు ప్రత్యేక పూజలు

రాట్నాలకుంట (పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా ద్రవ్యాలు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.89,627 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సతీష్‌కుమార్ తెలిపారు.

నేటి నుంచి ధార్మిక కార్యక్రమాలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా సోమవారం నుంచి అక్టోబరు 3వ తేదీ వరకు నియోజకవర్గ వ్యాప్తంగా ధార్మిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సనాతర ధర్మం పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 30న ఆలయాల్లో దీపారాధన, అక్టోబరు 1న ఓం నమో నారాయణ మంత్ర పఠనం, 2న నగర సంకీర్తన, 3న ఆలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

విద్యుత్తు ఈఈగా నరసింహమూర్తి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ విద్యుత్తు ఈఈగా కె.నరసింహమూర్తి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయవాడలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికొచ్చారు. ఆయనను విద్యుత్తు ఉద్యోగ సంఘ నాయకుడు యు.కృష్ణంరాజు తదితరులు అభినందించారు.

15 నాటికి సభ్యత్వాలు పూర్తి చేయాలి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: మానవత స్వచ్ఛంద సేవా సంస్థలో సభ్యత్వాలను అక్టోబరు 15 నాటికి పూర్తి చేయాలని సంస్థ ప్రాంతీయ ఛైర్మన్ పుప్పాల గోపి అన్నారు. నారాయణపురంలో సంస్థ నెల వారీ సమావేశం మండల అధ్యక్షుడు వేగేశ్న రంగరాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. అక్టోబరులో ఉచిత వైద్య శిబిరాలు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని తీర్మానించారు. సంస్థ డైరెక్టర్ కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, విష్ణుమూర్తి, వేగేశ్న సూర్యనారాయణరాజు, కోనె వీర వెంకట సత్యనారాయణ, రామిరెట్టి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగుసు ఇలా... ఉత్సవాలు ఎలా?

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: కైకరంలోని పాత హరిజనపేటలో మురుగు నీరు రోడ్డెక్కింది. స్థానికంగా ఉన్న ఇళ్ల నుంచి వచ్చే మురుగు గొంతేలమ్మ, నందమ్మ ఆలయం ఎదుట సీసీ రోడ్డుపై నిలిచిపోతోంది. దసరా ఉత్సవాల నిర్వహణకు మురుగు నీరు అవరోధంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. మురుగునీరు రోడ్డు మీదకు రాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై కార్యదర్శి శివ సుబ్రహ్మణ్యంను వివరణ కోరగా సమస్య తన దృష్టికి వచ్చిందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

రైతు సేవా కేంద్రాలకు తాళాలు!

దెందులూరు, న్యూస్‌టుడే

అన్నదాతల సంక్షేమం ధ్యేయంగా సేవలందించాల్సిన రైతు సేవా కేంద్రాలు కొన్నింటికి తాళాలు వేసి ఉంటున్నందున రైతులు నిరాశగా వెనుదిరుగుతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఈ పరిస్థితి నెలకొందనే విమర్శ వినిపిస్తోంది.

దెందులూరు నియోజకవర్గంలో 98 రైతు సేవా కేంద్రాలు ఉండగా.. వీటిలో 80 వ్యవసాయ శాఖకు.. మిగతావి మత్స్య శాఖకు సంబంధించినవి. వ్యవసాయానికి సంబంధించి ప్రస్తుత ఈ-పంట నమోదు, పంట నష్టపరిహారం జాబితాల పరిశీలన, సామాజిక తనిఖీలు, పొలం పిలుస్తోంది, ధాన్యం సేకరణ తదితర కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో రైతు సేవాకేంద్రాలు మూసి ఉండటం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయమై ఏలూరు వ్యవసాయ సహాయక సంచాలకులు సుబ్బారావు మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటున్నారన్నారు. అయినా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని తెలిపారు. సిబ్బందిని ఇది మంచి ప్రభుత్వం, స్వచ్ఛతా మీ సేవ వంటి కార్యక్రమాలకు వినియోగిస్తున్నారన్నారు.

దెందులూరు మండలం గోపన్నపాలెం రైతు సేవా కేంద్రం-1 ఎప్పుడూ మూసే ఉంటుందని రైతులు చెబుతున్నారు. గ్రామస్థులు వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. వీరికి వ్యవసాయ, ఉద్యాన సహాయకుల సేవలు అవసరం.

SIR C R REDDY COLLEGE (AUTONOMOUS), ELURU
(RE-ACCREDITED CONTINUOUSLY IN QUADRA CYCLE WITH AT 'A' GRADE BY NAAC)

ICET-2024-NOTIFICATION : CAT-B (MANAGEMENT QUOTA) AND SPOT ADMISSIONS

Applications are invited from eligible candidates seeking admissions to the following CAT-B (Management Quota) seats and Left over vacancies under

పోలవరం

• పోలవరం • చింతలపూడి

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పలువురు గ్రేడ్-1, 2 పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. వారి స్థానాల్లో కొత్త వారు నియమితులయ్యారు. పరింపూడి పంచాయతీ కార్యదర్శి సీహెచ్ సత్యనారాయణ.. పోడూరు మండలం పెనుమదం, యర్రంపేట కార్యదర్శి ఎస్కే నజీర్‌అహ్మద్.. దేవరపల్లి మండలం గౌరీపట్నం, పొంగుటూరు కార్యదర్శి వి.నాగేశ్వరరావు.. పెదవేగి మండలం వంగూరు, కన్నాపురం కార్యదర్శి బి.చినకుమారి.. యర్రంపేటకు బదిలీ అయ్యారు. పరింపూడి కార్యదర్శిగా గోపాలపురం మండలం గుడ్డిగూడేనికి చెందిన కె.సురేశ్, కన్నాపురం కార్యదర్శిగా చాగల్లుకు చెందిన ఎల్.రవికుమార్, పొంగుటూరు కార్యదర్శిగా మండవల్లి మండలం కానుకొల్లులో పనిచేస్తున్న రుక్సానా నియమితులయ్యారు.

ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: నేర ప్రవృత్తి వీడి సన్మార్గంలో పయనించాలని సీఐ కృష్ణ బాబు సూచించారు. జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాతనేరస్థులు, రౌడీషీటర్లకు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచామని, గొడవలకు దిగి ప్రజా శాంతికి భంగం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పాతనేరస్థులు, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ కృష్ణబాబు

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

క్రీడాకారులతో ప్రిన్సిపల్ బ్రాహ్మణేశ్వరమ్మ

చింతలపూడి, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-14, 17, 19 విభాగాల్లో ఏలూరు, పెదవేగి, జంగారెడ్డిగూడెంలలో ఇటీవల నిర్వహించిన సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, యోగా తదితర పోటీల్లో ప్రతిభ చూపి 34 మంది వసతి గృహం విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నాగిరెడ్డిగూడెం బాలికల గురుకుల వసతి గృహం ప్రిన్సిపల్ బ్రాహ్మణేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను సిబ్బంది అభినందించారు.

ఉచిత వైద్య సేవలు

చింతలపూడి, న్యూస్‌టుడే: మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రేచర్లలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డీఎన్‌రావుపేటకి చెందిన మూత్ర పిండాల వ్యాధిగ్రస్తుడు ఎం.రోశయ్యకు రూ.7వేలు ఆర్థిక సహాయం చేశారు. వైద్యులు సత్యనారాయణ, జి.దీప్తి, సురేంద్రబాబు సేవలందించారు.

దసరా ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గురవాయిగూడెం అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న సరస్వతి అమ్మవారి దసరా మహోత్సవాల కరపత్రాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేశారు. అక్టోబరు 3 నుంచి దసరా వేడుకలు నిర్వహించనున్నట్లు కమిటీ ఛైర్మన్ కె.రామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టి.వెంకటేశ్వరరావు, కె.కృష్ణారావు, జి.ఏడుకొండలు, ఎన్.సూర్యచంద్రరావు, బి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి'

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మాదిగలంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పలువురు నాయకులు వ్యాఖ్యానించారు. మాదిగల మండల స్థాయి సమావేశం ఆదివారం ద్వారకాతిరుమలలో నిర్వహించారు. బాబూ జగ్జీవన్‌రామ్ సామాజిక భవనం నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని ఏపూరి కిశోర్, బొబ్బిలి బాబూరావు, లింగంకుంట నరసయ్య, కంకిపాటి గాంధీ తదితరులు తెలిపారు.

బాపనమ్మకు ప్రత్యేక పూజలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం పంచాయతీ పరిధి జగన్నాథపేట గ్రామస్థులు ఆదివారం బాపనమ్మ వారి మొక్కులు తీర్చుకున్నారు. తొలుత గ్రామ దేవత కడెమ్మకు పసుపు, కుంకుమ, సారె, చీర సమర్పించారు. అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.

వేంకన్నకు పవిత్రాల సమర్పణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఉత్సవాల్లో భాగంగా గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వర స్వామికి ఆదివారం పవిత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులకు అభిషేకాలు చేశారు.

నాలుగేళ్లయినా గ్రామ పాలనేనా..?

నగర పంచాయతీలో సిబ్బంది కొరత.. అభివృద్ధి పనులపై ప్రభావం

చింతలపూడి, న్యూస్‌టుడే: నగర పంచాయతీగా వర్గీకృతి కల్పించి నాలుగేళ్లయినా నియోజకవర్గ కేంద్రం చింతలపూడిలో పంచాయతీ పాలన తలపిస్తోంది. ఇప్పటి వరకు పూర్తి స్థాయి ఉద్యోగుల కేటాయింపే జరగలేదు. ఈ ప్రభావం అటు ఆదాయం, ఇటు అభివృద్ధి పనులపై పడుతోంది.

కమిషనర్ ఉంటే చాలా..

నగర పంచాయతీలో కమిషనర్, పట్టణ ప్రణాళిక అధికారి, సీనియర్ అసిస్టెంట్, అకౌంటెంట్‌లు ఉండగా.. వీరిలో ఇటీవల ముగ్గురు బదిలీ కాగా.. సీనియర్ అసిస్టెంట్ మాత్రమే మిగిలారు. తిరిగి కమిషనర్‌గా నియమించగా.. మిగిలిన ఇద్దరిని కేటాయించలేదు. మేనేజర్, ప్రజారోగ్య అధికారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మేస్త్రీ, పట్టణ ప్రణాళిక ఇంజినీర్ పోస్టులను భర్తీ చేయలేదు. 50 మందికి పైగా పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు. వారిపై పర్యవేక్షణ చేసే వారే లేరు.

సచివాలయ ఉద్యోగులు..

ఇటీవల జరిగిన బదిలీల్లో నగర పంచాయతీలోని ఐదు సచివాలయాల పరిధిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు బదిలీ అయ్యారు. వారి స్థానాలను ఎవరూ కోరుకోలేదు. అలాగే గ్రేడ్-5 కార్యదర్శులు కూడా వేరే ప్రాంతాలకు వెళ్తున్నారు. మిగిలిన సచివాలయ ఉద్యోగుల్లో 50శాతం మంది పంచాయతీల్లో పనిచేసేందుకు ఇష్టపడుతున్నారు. నగర పంచాయతీలో ఉద్యోగం చేస్తే భవిష్యత్తులో పురపాలక సంఘాల్లో మాత్రమే జీవిత కాలం ఉద్యోగం చేయాల్సి వస్తుందనే కారణంతో దూర ప్రాంతాలకు వెళ్లలేక, ప్రస్తుత బదిలీల్లో దగ్గర్లోని పంచాయతీలను కోరుకొని వెళ్లిపోతున్నారు.

పన్నుల వసూళ్లపై ప్రభావం

చింతలపూడి నగర పంచాయతీలో 7235 అసెస్మెంట్లు ఉన్నట్లు లెక్క తేల్చారు. మొత్తం డిమాండ్ రూ.2.33 కోట్లు ఉండగా రూ.కోటికి పైగా ఇంకా బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పన్నుల వసూళ్లకు సైతం ఇద్దరు ఒప్పంద ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. ఈ పరిణామాలు నగర పంచాయతీ అభివృద్ధిపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నాయి.

ఆయిల్‌పామ్ మొక్కలు, బిందు సేద్య పరికరాలు ధ్వంసం

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులు కొరుటూరు వాసులకు ఆర్‌అండ్‌ఆర్‌లో పి.అంకంపాలెం రెవెన్యూ పరిధిలో భూములు కేటాయించారు. వాటి విషయంలో పదేళ్ల నుంచి స్థానిక గిరిజనులు తమకు పత్రాలున్నాయంటూ సాగు చేయకుండా అడ్డుకుంటున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో 218/3, 221 సర్వే నంబర్లలోని సుమారు 22 ఎకరాల భూముల్లోని ఆయిల్‌పామ్ మొక్కలు, డ్రిప్ పరికరాలను సమీప గ్రామాల గిరిజనులు ఆదివారం ధ్వంసం చేశారు. ఈ భూవివాదం విషయంలో ఉన్నతాధికారులు చొరవ చూపకపోవడంతో తరచూ గొడవలు జరుగుతున్నాయని, శాశ్వత పరిష్కారం చూపాలని నిర్వాసితులు కోరుతున్నారు.

విద్యార్థులకు వితరణ

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఐటీసీ (బీఎంఎస్) మహిళా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సీతారామనగరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, క్యారంబోర్డులు, క్రికెట్ కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలకు ఆర్థిక సాయం అందజేశారు. సమితి కార్యదర్శి రేష్మాశర్మ, బీఎంఎస్ సభ్యులు లక్ష్మీ, అల్కాప్రఫుల్, శైలజ, ఐటీసీ ఉద్యోగులు శేషు, రాజేశ్ పాల్గొన్నారు.

వన సంరక్షణ సభ్యులకు భూమి కేటాయించాలి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: వన సంరక్షణ సమితి సభ్యులకు హెక్టార్ భూమిని కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి గురవయ్య అన్నారు. పాత చింతలపూడిలో వన సంరక్షణ సమితి సభ్యులతో ఆదివారం సీపీఐ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు భూమి పంచాలన్నారు. జంతువులకు ఉపయోగపడేలా అడవుల్లో పండ్ల మొక్కలు నాటాలన్నారు. పాత చింతలపూడిలో విద్యుత్తు నియంత్రిక, మురుగు కాలువలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాబు, వజ్రం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను పునఃప్రారంభించాలి

గ్రామస్థులతో మాట్లాడుతున్న రామకృష్ణ, నాయకులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం మారుమూల కొర్నివారిగూడెం గ్రామంలో పాఠశాలను పునఃప్రారంభించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ కోరారు. ఆదివారం ఆయన నేతృత్వంలో నాయకులు గ్రామాన్ని సందర్శించారు. విద్యార్థులు తక్కువ మంది ఉన్నారన్న సాకుతో గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలను పదేళ్ల కిందట మూసేశారన్నారు. ప్రస్తుతం 25 మంది చిన్నారులు ఉన్నారని, చదువు కోసం దూరాంతరంలోని పాఠశాలకు వెళ్లాల్సి రావడంతో పలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా, ఐటీడీఏ అధికారులు పట్టించుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. సంఘం మండల అధ్యక్షుడు కారం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..

జంగారెడ్డిగూడెం : 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి : 76759 19086

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే

సమస్య: చింతలపూడి వెళ్లే దారిలో కామవరపుకోట శివారులో చెరువు సమీపంలో భారీ గోతులు పడ్డాయి. వర్షం కురిసిన సమయాల్లో చెరువు నీరు కూడా రోడ్డెక్కుతోంది. ఈ కారణంగా గోతులు గుర్తించక లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. **-సుబ్రహ్మణ్యం, కామవరపుకోట**

సమాధానం: మరమ్మతులకు రూ.25 లక్షలతో అంచనాలు వేశాం. అనుమతుల కోసం ప్రభుత్వానికి పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం. **-కొండలరావు, ఏఈ, ఆర్‌అండ్‌బీ**

సమస్య: జంగారెడ్డిగూడెం పట్టణంలోని శాలిపేటలో కుక్కల బెడద అధికంగా ఉంది. గుంపులు, గుంపులుగా తిరుగుతున్నాయి. రాత్రి వేళల్లో చాలా ఇబ్బందులు పడుతున్నాం. **-ఓదూరి రమేశ్, జంగారెడ్డిగూడెం**

సమాధానం: కుక్కల సమస్య పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నాం. **-నరేంద్రకుమార్, కమిషనర్**

సమస్య: పట్టణంలో బస్టాండ్ నుంచి బాలికల ఉన్నత పాఠశాల రోడ్డు వరకు వీధి దీపాలు వెలగడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. **-విశ్వనాథరాజు, జంగారెడ్డిగూడెం**

సమాధానం: వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

సమస్య : పట్టణంలోని అయిదో సచివాలయానికి వెళ్లే దారిలో మలుపు వద్ద విద్యుత్తు నియంత్రిక చుట్టూ తుప్పలు మొలిచాయి. ఈ కారణంగా బాలికల ఉన్నత పాఠశాల రోడ్డులోకి వెళ్లే వారికి మార్గం కనిపించడం లేదు. ప్రమాదాలు జరుగుతున్నాయి. **-శేషుకుమార్, జంగారెడ్డిగూడెం**

సమాధానం: తుప్పలు తొలగించి రహదారి కనిపించేలా చేస్తాం. **-నరేంద్రకుమార్, పురపాలక కమిషనర్, జంగారెడ్డిగూడెం**

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

సమస్య: గ్రామంలో తాగునీరు తక్కువగా రావడంతో దూర ప్రాంతాల నుంచి తెచ్చుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నాం. ప్రధాన రహదారి గోతులతో అధ్వానంగా ఉంది. **-వేల్పుల గంగాజలం, మంగపతిదేవిపేట**

సమాధానం: తాగునీటి పైపులైను మరమ్మతులకు గురైంది. సమస్యను గుర్తించి పరిష్కరించాం. రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాం. **-రాజకుమార్, పంచాయతీ కార్యదర్శి**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే

సమస్య: చింతలపూడి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే రహదారిలో వ్యర్థాలు తొలగించడం లేదు. వాటి నుంచి దుర్వాసన వస్తోంది. కొందరు చెత్తకు నిప్పు పెడుతుండటంతో అవస్థలు పడుతున్నాం. **-రహీం, స్థానికుడు**

సమాధానం: పరిసరాలు శుభ్రంగా ఉంచుతాం. **-రాజా, సచివాలయ కార్యదర్శి, చింతలపూడి**

టి.నరసాపురం, న్యూస్‌టుడే

సమస్య: గ్రామంలోని ఇళ్లలో వాడిన నీరు ప్రధాన రహదారిపైకి చేరుతోంది. రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. **-కె.రాంబాబు, అల్లంచర్లరాజుపాలెం**

సమాధానం: రహదారిపై ఆక్రమణలు ఉన్నాయి. వాటిని తొలగించి, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. **-నార్ని వెంకట్రావు, సర్పంచి**

నాడు వెలవెల.. నేడు జలకళ..!

మార్చి 8న వెలవెలబోతున్న జలాశయం

ప్రస్తుతం నిండుకుండలా..

పోలవరం మండలం లక్ష్మీనారాయణపేటలోని కొవ్వాడ కాల్వ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. పోలవరం, గోపాలపురం మండలాల్లోని గ్రామాలకు సాగునీటిని అందించే ఈ ప్రాజెక్టు గరిష్ఠ నీటి మట్టం 409 మిలియన్ ఘనపు అడుగులు కాగా శనివారం నాటికి 403.89 మిలియన్ ఘనపు అడుగులుందని జల వనరుల శాఖ డీఈ రాంబాబు తెలిపారు. మార్చి 8న నీరులేక వెలవెలబోతున్న చిత్రం మొదటిది. నేడు జలకళతో నిండుకుండను తలపిస్తున్న చిత్రం రెండోది. **-ఈనాడు, పోలవరం**

వరద ప్రవాహానికి అడ్డంకిగా చెట్ల కొమ్మలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం గ్రామ శివారులోని జల్లేరు వాగుపై నిర్మించిన కల్వర్టు తూరల్లో భారీ చెట్ల కొమ్మలు, ఇతర చెత్తాచెదారాలు అడ్డుపడి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఇటీవల ఎగువన కురిసిన వర్షాలకు జల్లేరు వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో పరివాహక ప్రాంతాల్లోని చెట్లు ఇతర వ్యర్థాల దిగువకు కొట్టుకొచ్చి.. కల్వర్టు తూరల వద్ద నిలిచిపోయాయి. నీటి ప్రవాహం సాఫీగా సాగనీయకుండా అడ్డుపడుతున్నాయి. ఈ కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని సమీప ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ సిబ్బంది వాటిని తొలగించాల్సి ఉందని, పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని పంచాయతీరాజ్ ఏఈ అంకిరెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేని మహిళ చింతలపూడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై కుటుంబరావు ఆదివారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. తెలంగాణ రాష్ట్రం దమ్మపేట మండలం గండుదా తండాకు చెందిన భూక్యా భద్రమ్మ (48) కొద్ది రోజుల కిందట మతిస్థితిమితం కోల్పోయింది. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట ఇంటి నుంచి బయటకు వచ్చి.. చింతలపూడి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తోంది. ఆదివారం ఉదయం అనారోగ్యంతో చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా వైద్యులు చికిత్స అందిస్తుండగా మృతిచెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వచ్చారు. పరీక్ష అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై ఆత్రేయపురం పోలీసులు కేసు నమోదు చేశారు. కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెంలోని మంచిమి సత్యనారాయణ(53) కూలి చేసుకుంటూ జీవిస్తున్నారు. భార్య రామలక్ష్మితో శనివారం వాడపల్లి వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చారు. తిరిగి వెళుతుండగా పులిదిండి సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు పడిపోయారు. ఇరువురికీ తీవ్ర గాయాలు కాగా రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం సత్యనారాయణ మృతి చెందారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాము తెలిపారు. వీరికి ఒక కుమార్తె ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి.. గొల్లప్రోలు, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా గొల్లప్రోలు శివారు బైపాస్‌రోడ్డులోని బి.ప్రత్తిపాడు కూడలి సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన అక్కిరాజు శ్రీనివాసరాజు (58) మృతి చెందినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. కత్తిపూడి నుంచి పిఠాపురం వైపు ద్విచక్రవాహనంపై వెళుతూ రోడ్డుపక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో శ్రీనివాసరాజు మృతిచెందినట్లు ఎస్సై వివరించారు. అతను లారీ డ్రైవరుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృత దేహాన్ని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుపై కేసు నమోదు చేస్తామన్నారు.

దారంతా తటాకాలే..

చింతలపూడి శివారు బోయగూడెం వద్ద..

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి నుంచి సత్తుపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై భారీ గోతులు ఏర్పడి వాహనదారులు పడే బాధలు వర్ణనాతీతం. ప్రధానంగా రేచర్ల ప్రధాన రహదారి వద్ద ప్రమాదకరంగా పెద్ద పెద్ద గోతులు పడటంతో ఈ మార్గంలో వాహనదారులు రాకపోకలు నిలిపేశారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ మార్గంలో నిత్యం వందలాది భారీ, అతి భారీ వాహనాలు తిరుగుతుంటాయి. వీటితో పాటు పాఠశాల బస్సులు కూడా ఇదే మార్గంలో ప్రయాణించాల్సిన దుస్థితి. ఈ గోతుల వల్ల భారీ వాహనాలను వేరే మార్గం వైపు మళ్లిస్తున్నారు. సీతానగరం ఆయిల్ పామ్ కర్మాగారానికి నిత్యం వందలాది పామాయిల్ లోడ్ లారీలు ఈ మార్గంలో వెళ్లడంతో గోతులు పెద్దవిగా తయారయ్యాయి. ప్రస్తుతం ఆ లారీలు రాఘవాపురం మీదుగా సీతానగరం కర్మాగారానికి వెళ్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు మాత్రమే ఈ మార్గంలో ప్రస్తుతం ప్రయాణం చేస్తున్నారు. ప్రధాన రహదారి అయినా కనీసం గోతులను కూడా పూడ్చకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనిపై ఆర్ అండ్ బీ ఏఈ సుందరరావు మాట్లాడుతూ నూతన రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

హమ్మయ్య.. మార్గం ఏర్పడింది..!

కుక్కునూరు-వేలేరుపాడు మార్గంలో వాహనాల రాకపోకలు

కుక్కునూరు, న్యూస్‌టుడే: మూడు నెలలుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజల కష్టాలు తప్పాయి. జులైలో గుండేటి వాగు వంతెన అనుసంధాన మార్గం గోదావరి వరదలకు కొట్టుకుపోయింది. దీంతో 5 కి.మీ. లు వెళితే వచ్చే కుక్కునూరుకు వయా నల్లకుంట మీదుగా దాదాపు 20 కి.మీ. ప్రయాణించి చేరుకోవాల్సి వచ్చేది. ఇటీవల వర్షాలు, వరదలు తగ్గిపోవడంతో అనుసంధాన మార్గాన్ని పునరుద్ధరించడంతో రాకపోకలు యథావిధిగా కొనసాగుతున్నాయి.

అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బుట్టాయగూడెం రోడ్డులో ఆదివారం ఉదయం క్షుద్ర పూజలు జరిగాయని సామాజిక మాధ్యమాల సందేశాలు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. రోడ్డుపై పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, గుమ్మడికాయ ఉండటంతో అటుగా వచ్చిన వాహనదారులు, స్థానికులు వాటిని చూసి భయపడ్డారు. విషయం తెలుసుకున్న సీఐ కృష్ణబాబు, ఎస్సై జబీర్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. వాహనానికి దిష్టి తీసే నిమిత్తం పసుపు, కుంకుమ చల్లి, గుమ్మడికాయ కొట్టడం జరిగిందని తేల్చారు. అసత్య ప్రచారాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిని ఉపేక్షించేది లేదని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర హెచ్చరించారు.

స్వచ్ఛందంగా గోతులు పూడ్పించారు

లింగపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు ఏలూరు-చింతలపూడి ప్రధాన రహదారిపై ధర్మాజీగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో భారీ గోతులు పడ్డాయి. సమస్యను స్థానికులు ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన, తెదేపా సీనియర్ నాయకులు కాకర్ల శివరావ్, గారపాటి బుజ్జియ్య సొంత నిధులు వెచ్చించి గోతులను పూడ్పించారు. దీంతో స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

నష్టపోయారు.. న్యాయం చేయండి: సీపీఎం

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులు భారీగా మోసపోయారనీ, వారికి న్యాయం చేయాలని సీపీఎం కోరింది. ఈ మేరకు ఆదివారం కుక్కునూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాగేంద్రరావు ఆ విషయాలు తెలియజేశారు. గిరిజనేతర నిర్వాసితులకు జంగారెడ్డిగూడెం మండలం చల్లావారిగూడెంలో ప్రభుత్వం పునరావాస కాలనీలు నిర్మించి మూడు ఐచ్ఛికాలు ముందుంచింది. మొదటి రెండు ఎంచుకున్న వారికి ఎటువంటి ఇబ్బంది లేదు. మూడో ఐచ్ఛికం ఇచ్చిన వారికి ఇంటి స్థలం కింద రూ.లక్ష నిర్మాణ వ్యయం రూ.2.85 లక్షలు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అక్కడ ఒక్కో ఇంటి స్థలం ప్రస్తుతం రూ.10 లక్షలు పలుకుతున్నట్లు నిర్వాసితులు చెబుతున్నారు. ఇప్పటికే కొంత మందికి పట్టాలు ఇచ్చారు. ఇప్పుడు వారంతా లబోదిబో మంటున్నారు. న్యాయం చేయాలని కోరారు.

రహదారుల మరమ్మతులకు రూ.5 కోట్లు

రాజవరంలో ఛిద్రమైన దారి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గ పరిధిలో పలు కీలక రహదారుల మరమ్మతులకు రూ.5 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ర.భ.శాఖ జంగారెడ్డిగూడెం డీఈఈ హరికృష్ణ తెలిపారు. పొంగుటూరు-యర్నగూడెం రహదారి ఏలూరు జిల్లా పరిధిలో కన్నాయగూడెం వరకు 2.80 కిలోమీటర్లకు రూ.30 లక్షలు, పోలవరం మండలం పట్టిసీమ ఎత్తిపోతల నుంచి పోలవరం వరకు (ఏజీఆర్‌బీ రోడ్డు) 2.60 కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చేందుకు రూ.9 లక్షలు, జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు కూడలి నుంచి రాచన్నగూడెం, పూచికపాడు రోడ్డు వరకు 7.80 కిలోమీటర్లకు రూ.245 లక్షలు, టి.నరసాపురం మండలం బొర్రంపాలెం-వెలగపాడు రోడ్డు 3.60 కి.మీలకు రూ.45 లక్షలు, పోలవరంలో ఏటిగట్టు కూడలి నుంచి పోలవరం బ్రాంచ్ రోడ్డు 2.695 కి.మీలకు రూ.9 లక్షలు, శ్రీనివాసపురం-పందిరిమామిడిగూడెం రోడ్డులో 10.973 కి.మీలకు రూ.25 లక్షలు, బుట్టాయగూడెం-కొమ్ముగూడెం-కంగాలవారి గూడెం రోడ్డు 3.70 కి.మీలకు రూ.25 లక్షలు, పొంగుటూరు-లక్కవరం రహదారిలో మంగపతిదేవిపాలెం సమీపంలోని ఎర్రకాలువ పైపుకల్వర్టు కాజ్‌వే వరకు 11.95 కి.మీలకు రూ.25 లక్షలు, బుట్టాయగూడెం-దొరమామిడి-పూచికపాడు రోడ్డు 3.80 కి.మీలకు రూ.40 లక్షలు, బొర్రంపాలెం, వెలగపాడు రోడ్డు 3 కి.మీలకు 7 లక్షలు, రమణక్కపేట- పోలవరం రోడ్డు 8.10 కి.మీలకు రూ.40 లక్షలు మంజూరయ్యాయి. ఆయా పనులను సత్వరమే చేపట్టనున్నట్లు డీఈఈ వివరించారు.

మణిపాల్ క్లినిక్

మణిపాల్ హాస్పిటల్ విజయవాడకు చెందిన

ప్రముఖ మెదడు & వెన్నుముక సంబంధిత వైద్య నిపుణులు

డా॥ వి.రవికాంత్ ఉప్పు

MS,MCh (Neuro Surgeon)

ప్రతి నెల 1వ & 3వ మంగళవారం ఉ॥ 11.00 గం॥ల - మ॥ 3.00గం॥ వరకు అందుబాటులో ఉంటారు.

ప్రముఖ గుండె సంబంధిత వైద్య నిపుణులు

డా॥ సి.హెచ్. లక్ష్మి నవ్య

MBBS,MD, DM (Cardiology)

ప్రతి నెల 1వ & 3వ బుధవారం ఉ॥ 10.30 ని॥ల - మ॥ 3.30ని॥ల వరకు అందుబాటులో ఉంటారు.

హర్షవర్ధన్ హాస్పిటల్

అట్లూరి వారి వీధి, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డ

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

ప్లాస్టిక్ నిషేధంపై శ్రద్ధ అవసరం

కైకలూరు, న్యూస్‌టుడే: ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ సంచుల నిషేధాన్ని అమలు చేసేలా అధికార యంత్రాంగం శ్రద్ధ చూపాలని స్వీప్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పిచ్చుకల పవన్‌కాంత్ అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని దేశం అంతటా నిషేధించారని తెలిపారు. ఎవరైనా గుట్టుగా అమ్మితే చర్యలకు ఉపక్రమించేలా గ్రామ పంచాయతీలకు అధికారం ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా కైకలూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఎక్కడా అమలు పరచిన దాఖలాలు లేవన్నారు. మానవ మనుగడకు ప్రమాదకారిగా మారిన ప్లాస్టిక్‌ను అక్టోబరు 2వ తేదీ నాటికి అరికట్టాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో శాంతియుతంగా నిరసన దీక్షలు చేయక తప్పదని తెలియజేశారు.

మూడు నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం

కలిదిండి, న్యూస్‌టుడే: కోరుకొల్లులోని పార్వతీ సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో అక్టోబరు 3 నుంచి 12వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో వీఎన్‌కే శేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు అలంకారాల్లో అమ్మవారికి ప్రతి రోజు వేద పండితుల ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

ప్రభల ఊరేగింపు

ఘనంగా వారాల పండగ

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: నూజివీడు పట్టణం వెలమపేటలో ఆదివారం వారాల పండగ నిర్వహించారు. ప్రభలు కట్టి ఊరేగించారు. వందేళ్లకు పైబడ్డ ఉత్సవం అనాదిగా వస్తున్న ఆచారంగా కొనసాగిస్తున్నారు. ఇక్కడ నిర్వహించే వారాల పండగతో పంటలు సుభిక్షంగా పండి, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని ప్రజలు నమ్ముతారు.

భక్తి శ్రద్ధలతో ఉరుసు

గంధం మహోత్సవంలో తెదేపా నాయకులు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలంలోని అల్లీనగరం దర్గాలో హజ్రత్ కరీముల్లా షాహ్ ఖాదరి ఔలియా 15వ ఉరుసు మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గుడివాడ, కైకలూరు నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున ముస్లిమ్ సోదరులు దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గుర్రంపై గ్రామ వీధుల్లో గుర్రంపై చందనాన్ని ఊరేగించారు. తెదేపా నాయకులు దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుల మతాలకు అతీతంగా గ్రామాల్లో పండగలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. మతాలపై విమర్శలు చేయకుండా అందులోని మంచిని గ్రహించాలని కోరారు. తెదేపా కన్వీనర్ వీరమల్లు నర్సింహారావు, మండల పార్టీ అధ్యక్షుడు నారగాని నాగేశ్వరరావు, ముళ్లపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు : 99486 40551	కైకలూరు: 73060 88555
ముసునూరు : 93983 81268	కలిదిండి: 90594 84862

కలిదిండి, న్యూస్‌టుడే

సమస్య: కలిదిండి శివారు మిలటరీపేటలో చిన్నపాటి వర్షం కురిసినా కాలనీ అంతా నీట మునుగుతోంది. కొన్ని రోజుల పాటు నీరు ఎటూ కదలకుండా ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- సాంబశివరావు, కలిదిండి**

సమాధానం: కాలువల్లో పూడిక తీయించి కాలనీలో లోతట్టు ప్రదేశాల్లో మెరక చేయించి సమస్యను పరిష్కరించేలా చూస్తాం. **- ఉదయ్‌కుమార్, పంచాయతీ ఈవో**

కైకలూరు, న్యూస్‌టుడే

సమస్య: కైకలూరు వైఎస్సార్ కాలనీలోని కరకట్టలో 15 రోజుల నుంచి ఇంటింటికి చెత్త సేకరణ చేయడం లేదు. దీంతో స్థానికులంతా చెత్త, వ్యర్థాలు కాలనీలోని ఇళ్ల చెంతనే పడేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. **- అంజలి**

సమాధానం: తక్షణమే చెత్త సేకరణ చేసేలా చర్యలు తీసుకుని పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తాం. **- వెంకటేశ్వరరావు, పంచాయతీ ఈవో, కైకలూరు.**

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే

సమస్య: ఆగిరిపల్లి - ఈదర ప్రధాన రహదారిలో మెట్ల కోనేరు సమీపంలో మురుగు నీరు రహదారిపై పారుతోంది. ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. **- వెంకట్రావు**

సమాధానం: మురుగు నీరు రహదారిపై పారకుండా చర్యలు తీసుకుంటాం. **- బొల్లినేని ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి**

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:

స్వచ్ఛంగా ఉండేలా.. ఆదాయం వచ్చేలా..

పంచాయతీల్లో స్వచ్ఛత నెలకొనేలా, ఆదాయం సృష్టించేలా తెదేపా హయాంలో ఏర్పాటు చేసిన ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను గత ప్రభుత్వం అలంకార ప్రాయంగా మార్చింది. దీంతో చాలా చోట్ల అవి నిరుపయోగంగా, అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయి. ఆ కేంద్రాలను పునరుద్ధరించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గాంధీ జయంతి రోజున వాటిని పునఃప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకు సంబంధించిన నివేదికలను జిల్లా అధికారులు సిద్ధం చేస్తున్నారు. నియోజక వర్గంలోని 88 పంచాయతీల్లో 88 సంపద కేంద్రాలు ఉన్నాయి. చాలా చోట్ల కేంద్రాల నిర్వహణను పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరాయి. వాటికి మరమ్మతులు చేసి పరిసరాలను పరిశుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురానున్నారు.

మండలం	నూజివీడు	ఆగిరిపల్లి	ముసునూరు	చాట్రాయి
పంచాయతీలు	29	25	16	18
సంపద కేంద్రాలు	29	24	16	18

ఉపాధి నిధులతో...

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణకు రూ. 9 నుంచి రూ.15 లక్షల చొప్పున గతంలో ఉపాధి హామీ నిధులు ఖర్చు చేశారు. ఇంటింటికి రెండు చెత్త బుట్టలు ఇచ్చారు. చెత్త సేకరణకు రిక్షాలు, ట్రాక్టర్లు ఇచ్చి క్లాప్ మిత్రలను నియమించి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని నిర్ణయించారు. వాటితో ఎరువు తయారు చేసి రైతులు, రైతు సేవా కేంద్రాలకు కిలో రూ. 10 వంతున విక్రయించి ఆదాయం పొందాలి. ఆ ఎరువు పంటకు వినియోగిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు లభిస్తాయి. ఆహార పదార్థాలు రసాయన రహితంగా పండించుకునే వీలుంటుంది. ఇలా చేయడం వల్ల పల్లెలు పరిశుభ్రంగా ఉంటాయి. అయితే గత వైకాపా ప్రభుత్వం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, తడి, పొడి చెత్త సేకరణను మరుగున పడేసింది.ఫలితంగా అవి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి.

2 నుంచి సంపద సృష్టి కేంద్రాల పునఃప్రారంభానికి చర్యలు

వినియోగంలోకి తీసుకొస్తాం...

అన్ని సంపద కేంద్రాలను అక్టోబర్ 2 నాటికి సిద్ధం చేసేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నాం. కొన్నిచోట్ల ముంపులో ఉన్న కేంద్రాలను వదిలేసి మిగిలిన అన్నింటిని తెరిపిస్తాం. సంపద సృష్టి కేంద్రాల్లో ఎరువు తయారీ వల్ల పంచాయతీలకు అదనపు ఆదాయం వస్తోంది. ఎక్కడా చెత్త, వ్యర్థాలు లేకుండా దృష్టి సారించి పూర్వ వైభవం తీసుకొస్తాం.

- ఎంపీఎన్ సుందరి, డీఎల్పీవో, నూజివీడు

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్, శ్రీనివాసరావు తదితరులు

తెదేపా బలోపేతమే లక్ష్యం కావాలి: చింతమనేని

చాట్రాయి, న్యూస్‌టుడే: తెదేపాను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని, ఇదే లక్ష్యంతో పని చేసిన వెల్ది రాంబాబు చిర స్థాయిలో నిలిచిపోతారనిదెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. మర్లపాలెం గ్రామంలో ఆదివారం వెల్ది రాంబాబు చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. గ్రామంలో మంచి నీటి సరఫరాకు ఏర్పాటు చేసిన ట్యాంకర్‌ను ఆయన ప్రారంభించారు. జిల్లా తెదేపా నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, బసవా రెడ్డి, వెంకటేశ్వరరావు, రవీంద్ర, చందు తదితరులు పాల్గొన్నారు.

ఏజీపీలకు పౌర సన్మానం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు ఏజీపీలుగా నియమితులైన గంజి నీలోత్పల్, గొల్ల బసవేశ్వరరావు, కొల్లూరు అర్జున్ చౌదరిలకు ఏలూరులోని మర్చంట్ ఛాంబర్ కల్యాణ మండపంలో ఆదివారం పౌర సన్మానం చేశారు. వారిని సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. మాజీ ఎంపీపీ కొడాలి ఆంజనేయచౌదరి, పారిశ్రామికవేత్త కె.చంద్రశేఖర్, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి గారపాటి కొండయ్యచౌదరి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఇప్పిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సనాతన ధర్మ పరిరక్షణ చైతన్య యాత్ర

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లిలో ఆదివారం సాయంత్రం సనాతన ధర్మ పరిరక్షణకు చేపట్టిన చైతన్య యాత్ర వైభవోపేతంగా సాగింది. ముదినేపల్లిలోని అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ద్విచక్రవాహనాలపై సింగరాయపాలెం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని అందరూ కాపాడాలన్నారు. కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం, కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. నాయకులు వత్తు మిల్లి ప్రసాద్, బావాజీ మఠం అర్చకులు ఆసూరి రంగనాథాచార్యులు, పుప్పాల శేషు, మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు, అర్చకులు

ద్విచక్ర వాహనాలపై ప్రదర్శన

ఇన తెదేపా విస్తృత స్థాయి సమావేశం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గ తెదేపా విస్తృత స్థాయి సమావేశం అక్టోబరు 1న కైకలూరులోని సీతారామ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు తెలిపారు. వడాలిలో ఆదివారం ఆయన మాట్లాడుతూ దీనికి తెదేపా రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్లు, యూనిట్లు, బూత్ కమిటీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. త్వరలో జరగనున్న పార్టీ సభ్యత్వ నమోదు, పట్టభద్రుల ఎన్నికల ఓటర్ల నమోదుపై చర్చిస్తారని ఆయన వివరించారు.

రాట్నాలమ్మకు ప్రత్యేక పూజలు

రాట్నాలకుంట (పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా ద్రవ్యాలు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 89,627 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సతీష్‌కుమార్ తెలిపారు.

చెక్కు అందిస్తున్న సుబ్రహ్మణ్యం తదితరులు

సీఏ విద్యార్థికి 'మానవత' సాయం

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం గన్నవరం గ్రామానికి చెందిన సీఏ విద్యార్థిని మండపాటి లక్ష్మీ శరణ్యకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సహాయాన్ని అందించారు. విజయవాడలో ఓ ప్రైవేటు విద్యాసంస్థ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సీఏ అర్హత పరీక్షలో లక్ష్మీ శరణ్య ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఆమెకు ఆర్థిక ఇబ్బందులు వెంటాడటంతో మండవల్లి మానవత అధ్యక్షుడు జి.విజయ్ గణేశ్‌ను సంప్రదించగా ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షురాలు అడుసుమిల్లి నిర్మలకు తెలియజేశారు. దీంతో ఆమె చొరవతో నెక్స్ట్ జన్ ఫీడ్స్ బొమ్ములూరు యజమాని అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం ముందుకు వచ్చి విద్యార్థినికి అవసరమైన రూ.1.75 లక్షల చెక్కును అందించారు. సహాయాన్ని అందించిన దాత సుబ్రహ్మణ్యాన్ని, కృషి చేసినసత్యనారాయణ, నిర్మలను మానవత రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు అభినందించారు..

ఇరు వర్గాల ఘర్షణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్వల్ప విషయమై మొదలైన గొడవ పెద్దదిగా మారిన సంఘటన ఇది. ఇరువర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. పెద కోమర్రులో పాస్టర్ వి.నాగరాజు, భార్య మార్తమ్మ నివాసం ఉంటున్నారు. ఆదివారం ఉదయం మార్తమ్మ కోడి పిల్లలకు మేత వేస్తుండగా ఆ ఇంటికి ఎదురుగా ఉంటున్న శ్రీదేవితో స్వల్ప విషయమై ఘర్షణ ఏర్పడింది. దీంతో శ్రీదేవి, ఆమె భర్త నరసయ్య, మరో ముగ్గురు.. మార్తమ్మ దంపతులు పరస్పరం కొట్టుకున్నారు. తర్వాత ఇరువర్గాలు గుడివాడలోని ప్రభుత్వ వైద్యశాలలో చేరి వైద్య సేవలు పొందుతున్నారు. ఈ విషయమై అవుట్ పోస్టు పోలీసులకు ఫిర్యాదులు అందాయి.

ట్రిపుల్ ఐటీ విద్యార్థుల 'స్వచ్ఛతా హీ సేవా'

పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: నూజివీడు పట్టణంలోని ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం నుంచి యానాది కాలనీ వరకు ర్యాలీగా వెళ్లి పర్యావరణ పరిశుభ్రత గురించి, ప్లాస్టిక్ నిషేధం, మురుగు కాలువల పరిశుభ్రత, మొక్కలు నాటడంపై కాలనీ వాసులకు తెలియజేశారు. కాలనీలో ఉన్న పాఠశాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు పీకి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను కళాశాల ఇన్‌ఛార్జి డైరెక్టర్ అమరేంద్ర కుమార్, పరిపాలన అధికారి లక్ష్మణరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రావణి కనక కుమారి, శ్రీనివాసరావు, జాజుల మధు, పీఆర్‌వో సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: నూజివీడు పట్టణం సమతా నగర్, నెహ్రూపేట, పండ్లకొట్టు కూడలి, బస్‌స్టాండ్ ప్రాంతాల్లో విద్యుత్తు కొత్త లైన్ ఏర్పాటు చేస్తున్నామని డీఈ సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రైతన్న చెంత.. సాంకేతికత అండ!

నూజివీడు, న్యూస్‌టుడే: ముసపద్ధతుల్లో పంటల సాగుకు స్వస్తి పలికి నూతన విధానాలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న 14 శాఖల సేవల్ని సద్వినియోగం చేసుకునేలా అందరి భాగస్వామ్యంతో ముందడుగు వేస్తున్నారు. పెట్టుబడి తగ్గించి పంటల దిగుబడి, ఆదాయం పెంచడమే ధ్యేయంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పొలం బాట పట్టారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాలు మొదలయ్యాయి.

అన్నదాతకు 'పొలం పిలుస్తోంది'తో కొత్త ఊపిరి

సాగును లాభసాటిగా మార్చడమే లక్ష్యం

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

నియోజకవర్గ సమాచారం..

మండలం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)
నూజివీడు	24,400
ఆగిరిపల్లి	28,500
ముసునూరు	15,300
చాట్రాయి	17,300
మొత్తం	85,500

రైతులను కలుసుకుని...

నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో సాగు చేసిన పంటలు ఇటీవల వచ్చిన వరదలు, వర్షాలకు దెబ్బతిన్నాయి. సమృద్ధిగా నీరందిన చోట్ల కొంత వరకు బాగున్నాయి. వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, పట్టు, ఉద్యాన, సేంద్రియ, మార్కెటింగ్ అధికారులు పొలం బాట పట్టాలని ప్రభుత్వం నిర్దేశించింది. వీరంతా రైతులను కలిసి సాగు కష్టాలు తెలుసుకోవడమే కాకుండా దిగుబడి పరిస్థితులు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పిస్తారు.

వారంలో రెండు రోజులు...

ప్రతి మంగళ, బుధ వారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించేలా మార్గదర్శకాలు వెలువడ్డాయి. రోజుకు రెండు గ్రామాల్లో శాస్త్రవేత్తలు, అధికారులు పొలం బాట పట్టనున్నారు. నేరుగా పొలాల్ని సందర్శించి అక్కడే రైతులతో మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు మంజూరయ్యాయి.

సద్వినియోగం చేసుకోవాలి...

రైతులకు ఉపయుక్తంగా ఉండేలా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. పెట్టుబడులు తగ్గించి దిగుబడులు, ఆదాయం పెంచేందుకు తోడ్పాటు అందిస్తాం. ఆధునిక సేద్యాన్ని అన్నదాతలకు చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టింది. రైతులు సద్వినియోగం చేసుకోవాలి. **- జి.విద్యాసాగర్, ఏడీఏ, నూజివీడు.**

లోపాలు గుర్తించి... లాభాల బాట పట్టించి..

సాగులో పంటల్ని పరిశీలించి చీడ పీడలను సకాలంలో గుర్తించనున్నారు. పంట దిగుబడులు తగ్గడానికి గల కారణాలు విశ్లేషించి వెంటనే పెంపునకు చర్యలు తీసుకోనున్నారు. సూక్ష్మ పోషకాల లోపాల్ని గుర్తించి భూసారం పెంచేలా సూచనలు ఇవ్వనున్నారు. తుంపర, బిందు సేద్యం విధానంలో పంటల సాగును ప్రోత్సహించనున్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ, రైతు మిత్ర సంఘాల ఏర్పాటు, వ్యవసాయ సంఘాల ద్వారా పంట పెట్టుబడులకు రుణాల మంజూరు, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం, డ్రోన్ టెక్నాలజీ, విత్తనశుద్ధి తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు.

వైభవంగా గంగానమ్మ సంబరాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరులోని పలు ప్రాంతాల్లో గంగా నమ్మ సంబరాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి అభిషేకాలు చేసి చద్ది పరమాన్నాన్ని కుంభంగా పోసి నివేదన చేశారు. నగరాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. విచిత్ర వేషధారుల ప్రదర్శనలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. గానుగులపేటలోని గంగనమ్మ, మహాలక్ష్మమ్మ, వినుకొండ వెంకమ్మ, పోతురాజు బాబులకు భక్తులు అభిషేకాలు చేశారు. విశేష అలంకరణలు చేశారు. కొత్తపేట గౌరీపరమేశ్వర ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయంలోని గంగానమ్మకు 108 మంది భక్తులు కలశాలతో తీసుకొచ్చిన జలాలతో అభిషేకం చేశారు. బావిశెట్టి వారిపేటలోని కనకదుర్గమ్మ, భూలోకమ్మ, గంగానమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. వి.వి.నగర్‌లో పోతురాజుబాబు, గంగానమ్మ సంబరాలు నిర్వహించారు. జనసేన నాయకుడు రెడ్డి అప్పలనాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

గెలుపొందిన విద్యార్థులతో హీల్ ప్రతినిధులు

ఖోఖో ఛాంపియన్‌షిప్‌లో విద్యార్థుల సత్తా

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఖోఖో ఛాంపియన్‌షిప్‌లో హీల్ విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపల్ బి.సాయిబాబు తెలిపారు. ఈనెల 22 నుంచి 25 వరకు హైదరాబాద్‌లో జరిగిన ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ విద్యార్థులు పాల్గొన్నారు. బాలుర జట్టు ప్రథమ, బాలికల జట్టు తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హీల్ కార్యదర్శి టి.లక్ష్మి, డైరెక్టర్ భాస్కర్, సీఈవో అజయ్‌కుమార్, మణి, హరీశ్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

పెనుమాకలంక రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

పడవపైనే ప్రయాణాలు..

మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరుకు వరద నీరు క్రమంగా తగ్గుముఖం పట్టి రెండు వారాలు గడుస్తున్నా పెనుమాక లంక రోడ్డుకు మాత్రం మోక్షం కలగడం లేదు. పెద ఎల్లగాడి-పెనుమాక లంక రోడ్డుపై ఇంకా వరదనీరు ప్రవహిస్తుండటంతో నేటికీ పడవలపైనే ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. 40 ఏళ్ల కాలంలో 30 రోజులు ప్రయాణాలు నిలిచిపోవడం ఇదే మొదటిసారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాత మణుగునూరు వద్ద రోడ్డుకు భారీగా గండి పడిపోవడంతో వాహనాల రాకపోకలకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. గండి పూడ్చితే కాని ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలు వెళ్లేందుకు వీల్లేదు. 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెనుమాక లంకకు వాహనాలపై వెళ్లాలంటే ప్రస్తుతం 30 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వస్తోందని వాపోతున్నారు.

అందిన పరిహారం

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం కానుకొల్లు గ్రామానికి చెందిన గొల్ల రాఘవేంద్రరావు ఈ నెల 3న భారీ వర్షాల కారణంగా రేకుల షెడ్డు ఇల్లు దెబ్బతింది. నాయకుల చొరవతో అధికారులు రాఘవేంద్రరావు పేరును నమోదు చేసి ఉన్నతాధికారులకు పరిహారం నిమిత్తం పంపించారు. మూడు రోజుల క్రితం రూ.10వేలు పరిహారం లబ్ధిదారు ఖాతాలో పడటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్తంభం చెరువు వద్ద చెరువును తలపిస్తూ

చెరువులే నయం!

వడాలి సెంటరులో..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వైకాపా అయిదేళ్ల పాలనలో రహదారుల నిర్మాణం, మరమ్మతులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో అవి రూపు కోల్పోయాయి. దీనికి తోడు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అవి మరింతగా దెబ్బతిన్నాయి. వడాలి ప్రధాన సెంటరులో, స్తంభం చెరువు వద్ద ప్రధాన రహదారులపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి చెరువులను తలపిస్తున్నాయి. ఎక్కడ లోతైన గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనికంటే చెరువులే నయమని, ఎంత లోతుందో తెలుస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి వెంటనే ముదినేపల్లి నుంచి సింగరాయపాలెం వరకు రహదారికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	దేవర
సత్యనారాయణ మినీ	సత్యం సుందరం
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	దేవర
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	మత్తు వదలరా 2
ద్వారక సినిమాస్ స్క్రీన్3	దేవర
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	కళింగ
కైకలూరు	
విజయలక్ష్మి జీ3 సినిమాస్	దేవర
మాగంటి సినిమాస్	సత్యంశివం
శ్రీవెంకటరమణ సినిమాస్	దేవర
ముదినేపల్లి: పూర్ణిమ	దేవర

(c) eenadu